అంధ్రపత్రిక దినపత్రిక
1—8—74 తేదీ నుండి చందా రేట్లు
విడి పత్రిక — 0—25 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరమునకు —	రు. 88—00	95—20
ఆరుమాసములకు—	రు. 44—00	47—60
3 మాసములకు—	రు. 22—50	24—30
1 మాసమునకు—	రు. 7—50	—

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
సోమవారం
12—8—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

కంపుటం : 61
సంచిక : 131
పుటలు : 4
వెల : 25 పైసలు



భారత్, అమెరికాల మధ్య మైత్రి అభివృద్ధి: ఫోర్డ్ ఆకాంక్ష

"ఎక్కడన్నా స్థలం చవగ్గా ఉంటే చెప్పండి కొందామని ఉంది!"

"బుధగ్రహంలో కొనండి. చవగ్గా దొరుకుతుందని పత్రికలో ఉంది!"

వాషింగ్టన్, ఆగస్టు 11 : భారత్, అమెరికాలమధ్య మైత్రి పటిష్టం కావాలని అమెరికా కొత్తఅధ్యక్షుడు జెరాల్డ్‌ఫోర్డ్ కోరుతున్నారు.

ఆయన ఈ విషయాన్ని తెలుపుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి లేఖ పంపారు. ఈ లేఖను అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌కు అందజేశారు.

శ్రీ కౌల్ నిన్న కిసింజర్‌ను కలుసుకుని సంభాషణలు జరిపారు. అమెరికా విదేశాంగ విధానం ఇప్పటివలెనే కొనసాగుతుందని కిసింజర్ హామీ యిచ్చారు. శ్రీ కౌల్ ఈ వారంలోనే అధ్యక్షుడు ఫోర్డ్‌ను కలుసుకుంటారు.

శ్రీ ఫోర్డ్, శ్రీమతి గాంధికి వ్రాసిన లేఖలోని అంశాల మాదిరిగానే శ్రీ కిసింజర్ భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్‌కు లేఖ వ్రాశారు. అమెరికా, భారత్‌ల మధ్య సంబంధాల మెరుగుదలకు కృషి కొనసాగించాలని కిసింజర్, కౌల్‌లు అంగీకరించారు. భారత ఉపఖండంలో పరిస్థితిపై కూడా వీరు చర్చించారు. కిసింజర్ అక్టోబరులో భారత్ వస్తున్నారు.

ఫోర్డ్ ప్రభుత్వ విదేశాంగ విధానంలో పెద్దగా మార్పులు ఉండబోవని తనను కలుసుకున్న 33 దేశాల రాయబారులకు కిసింజర్ హామీ యిచ్చారు. నిన్న ఆయనను కలుసుకున్న వారిలో పాకిస్తాన్, ఇరాన్ రాయబారులు, 30 మంది ఆఫ్రికన్ దేశాల రాయభారులుఉన్నారు.

కిసింజర్ భారత్‌లోనేగాక పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో కూడా పర్యటిస్తారు.

కొత్త అధ్యక్షుడు ఫోర్డ్ ప్రజల మనిషి అని, భారత్‌కు మిత్రుడని తాము భావిస్తున్నామని శ్రీ కవుల్ పత్రికల వారితో అన్నారు.

అమెరికా మంత్రివర్గ సమావేశం

కొత్త అధ్యక్షుడు ఫోర్డ్ నిన్న ప్రధమంగా మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సరిహద్దా, విషయాలేకాకుండా అంతర్జాతీయ పరిస్థితి గురించి, ముఖ్యంగా మధ్య ప్రాచ్య పరిస్థితి గురించి ఈ సమావేశంలో చర్చించారు. అమెరికాలో ద్రవ్యోల్బణం, ఇతర ఆర్థిక సమస్యలపై కూడా చర్చించారు.

ఇప్పటి మంత్రులు ఉన్నతాధికారులు తన ప్రభుత్వంలో కూడా కొనసాగుతారని ఫోర్డ్ ప్రకటించారు.

ఉపాధ్యక్ష పదవికి తగిన అభ్యర్థిని సూచించవలసిందిగా ఫోర్డ్ తన సహచరులను కోరారు.

సమితికి మద్దతు

దక్షిణాఫ్రికా సమితికి అమెరికా మద్దతు కొనసాగగలదని జెరాల్డ్‌ఫోర్డ్ సమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్‌వాల్డ్‌హెయిమ్‌కు మొన్న వాషింగ్టన్ లేఖలో తెలియ జేశారు.

అమెరికా కొత్త అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ పోప్ పాల్ నిన్న ఒక సందేశం పంపారు.



ప్రపంచ జనాభా పెరుగుదల సమస్య పై బుఖారెస్టులో సభ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ఈ శతాబ్దం నాలుగవ పాదంలో ప్రపంచ జనాభా మరో 300 కోట్ల మేరకు పెరిగే ప్రమాదంపట్ల, జనాభా పెరుగుదల రేటును తగ్గించేమార్గాలను అన్వేషించేందుకు 140కి పైగా దేశాలకు చెందిన జనాభా శాస్త్రాల నిపుణులు, ప్రణాళికా రచయితలు, ఆర్థిక, సాంఘిక శాస్త్రవేత్తలు ఈ నెలలో బుఖారెస్ట్‌లో సమావేశమవుతున్నారు.

ఆగస్టు 19వ తేదీ నుంచి 30వ తేదీవరకు దక్షిణాజ్యసమితి ఆధ్వర్యాన జరుగనున్న ఈ ప్రపంచ జనాభా మహాసభ ప్రధానంగా రాజకీయ స్థాయిలో జరుగుతుంది. 1985నాటికి జనాభా పెరుగుదల రేటును ఇప్పటి రెండు శాతం నుంచి 1.7 శాతానికి తగ్గించేమార్గాన్ని ఈ మహాసభ రూపొందించగలదని భావిస్తున్నారు.

మహాసభకు హాజరయ్యే భారతీయ ప్రతినిధి వర్గానికి కేంద్ర ఆరోగ్య, ప్రణాళికల శాఖ మంత్రి డా. కరన్‌సింగ్ నాయకత్వం వహిస్తారు. భారతదేశం తరపున మహాసభకు సమర్పించనున్న పత్రాన్ని ఉన్నతాధికార సంఘం ఒకటి తయారు చేస్తున్నది.

జనాభా పెరుగుదల రీతులను, జనాభా పెరుగుదలపై ఆర్థిక, సాంఘిక అభివృద్ధి ప్రభావాన్ని, పరిమితమైన సహజ సంపదలు వచ్చే శతాబ్దంలో ఎంత జనాభాను పోషించగలవన్న విషయాన్ని మహాసభ పరిశీలిస్తున్నది.

దక్షిణాజ్యసమితి ఆధ్వర్యాన జరిగిన పరిశోధనవల్ల, బుఖారెస్టుమహాసభకు సన్నాహంగా జరిగిన నాలుగు అంతర్జాతీయ సదస్సులలో నిపుణులు చేసిన సిఫారసుల్లో చాలా సమాచారంలభ్యమైంది. దానిఆధారంగా కార్యాచరణకు ఒక ముసాయిదా పథకం రూపొందించబడింది.

జనాభా పెరుగుదల ఇప్పటి మాదిరిగా సంవత్సరానికి రెండుశాతం చొప్పున కొనసాగితే ప్రతి 35 సంవత్సరాలకు ప్రపంచ జనాభా ప్రస్తుతం (ప్రపంచ జనాభా సుమారు 390 కోట్లు) రెట్టింపు అవుతుందని ముసాయిదా పథకం తెల్పుతోంది.

1950 నుంచి ప్రపంచ జనాభా దాదాపు 50 శాతం పెరిగింది. వెనుకబడి ఉన్న ప్రాంతాలలో ప్రత్యేకించి దక్షిణ, తూర్పు ఆసియా దేశాలలో పెరిగినజనాభామొత్తం పెరుగుదలలో 54 శాతం వరకు ఉన్నది. అందువల్ల వెనుకబడి ఉన్న దేశాలు తమ జనాభా పెరుగుదల రేటును ఇప్పటి 2.4 శాతం నుంచి రెండు శాతానికి తగ్గించుకునేందుకు లక్ష్య నిర్ణయం చేసుకోవాలి.1978—79 సంవత్సరాంతానికి జననాల రేటును ఈ స్థాయికి తగ్గించుకోవాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకున్నది.

జనాభా పెరుగుదలను పరిమితం చేసే లక్ష్యాలు, విధానాలు జీవన పరిస్థితులను మెరుగు పరచేవిగా ఉండాలని కార్యాచరణ పథకం సూచిస్తున్నది. జనాభాపెరుగుదల రేటులపట్ల ఆందోళనతో కీలకమైన అభివృద్ధి సమస్యను నిర్లక్ష్యం చేయరాదు. వెనుకబడిన దేశాలలో జనాభా శీఘ్రంగా పెరుగుతూండటమే ధనిక, నిర్ధనిక దేశాల మధ్య అంతరం విస్తృతం కావడానికి ప్రధాన కారణం.

చందనతైల పరిశ్రమలో సంక్షోభం

బెంగుళూరు, ఆగస్టు 11 : విదేశ మారకం ఆర్జించే చందనతైల పరిశ్రమ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది.

నిలకడగా సప్లయి సాగించక పోతే కొన్ని గోళ్ళు నిలుపుదల చేస్తామని విదేశ వ్యాపారులు చెప్పినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఉత్పత్తి 120000 కిలోల నుండి 80000 కిలోలకు తగ్గడంవల్ల గతసంవత్సరం ఎగుమతులు 77000 కిలోల నుండి 50 వేల కిలోలకు తగ్గాయి.

అటవీశాఖవారు గంధపువెక్కి సప్లయి తగ్గించడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడింది.

మైసూరు ప్రభుత్వ చందనతైల పరిశ్రమ అరవై సంవత్సరాలుగా వుంది. షిమోగా ప్రభుత్వయాజమాన్యంలో మరొక పరిశ్రమ వుంది. ప్రయివేటు రంగంవారి పోటీ వల్ల తమ్మనపడు వేలంలో ధరలు పెరుగుతున్నాయి.

బట్టీపట్టడానికి పనికివచ్చే చందనం వేళ్ళ టన్ను రు. 78 వేల మేరకు వేలములో పలుకుతోంది.

అస్సాంలో వరదభీభత్సం : కనీసం 44 మంది మృతి

గౌహతి, ఆగస్టు 11 : అస్సాంలో ఈ సంవత్సరం వరదల మూలంగా కనీసం 44 మంది మరణించినట్లు నిన్న సాయంత్రం ఇక్కడకు అధికార రీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

అయితే వందమంది వరకు మరణించి వుంటారని అనధికార వార్తల వల్ల తెలుస్తోంది.

బ్రహ్మపుత్రకు దాని ఉపనదులకు వచ్చిన వరదలు నెమ్మదిగా తీస్తున్నప్పటికీ, అస్సాంలో వరద పరిస్థితిలో మొత్తంమీద నిన్న నిలకడగా ఉన్నది.

అస్సాం ప్రభుత్వము, వివిధ సంస్థలు వరద పీడిత ప్రాంతాలలో సహాయకార్యాలు నిర్వహిస్తున్నాయి. 50 వేల మందికి పైగా జనం సహాయక శిబిరాలలోను, వివిధ విద్యా సంస్థలలోను తల దాచుకుంటున్నారు.

సిబ్‌సాగర్ జిల్లాలో సుమారు 30 చదరపు కిలో మీటర్ల ప్రాంతంలోని పంట పొలాలను బ్రహ్మపుత్ర, దాని ఉపనది టుని ముంచివేశాయి.

ఇడిక్కిలో వరద ప్రమాద కారణాలు : కేంద్రంచే దర్యాప్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : కేరళలోని ఇడిక్కిజిల్లాలో ఈ పర్యాయం సంభవించిన వరదలలో రాతిగుట్టలు విచ్చిపోయి తీవ్రమైన నష్టాన్ని సంభవించి జీయడానికి సంబంధించిన సాంకేతిక సమస్యల పరిశీలనకు కేంద్ర జల విద్యుత్ ఉన్నతాధికార నిపుణులు శ్రీ కె. సి. థామస్ నాయకత్వాన ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్ళారు.

ఇడిక్కిజిల్లా పచ్చిని కనుముల కొండ సానువులతో నిండి వుంది. సుగంధద్రవ్యాలు పెచ్చుగావండి, విదేశాలకు ఎగుమతి అయి, దేశానికి అవసరమైన విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్నది. కిందటివారం వరదలవల్ల ఈ జిల్లాకు అపారనష్టం సంభవించింది.

కెనరా ఆర్థిక సహాయంతో అనకట్ట, విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం జరిగింది. వీరదలవల్ల వానికి ఏరాంటి ప్రమాదం సంభవించలేదని కేంద్రానికి నివేదిక చేరింది. అయితే ఆనకట్ట నిర్మాణం వల్ల జల ప్రవాహంలో మార్పులు రాతిగుట్టల పగుళ్ళకు కారణమయ్యాయాఅన్న విషయాన్ని నిపుణుల బృందం పరిశీలించ వున్నది. వరద నీటిని ఆనకట్ట కట్టలేకపోయింది, అందువల్ల హెచ్చుప్రమాదం సంభవించిందన్న వదంతులను కిందటివారంలో ఇక్కడికి వచ్చిన కేరళ ముఖ్యమంత్రి ఖండించారు. కొండల ఎగువ ప్రాంతాలలో అడవులను కొట్టివేయడంవల్ల ఇంత ప్రమాదం సంభవించినట్టు కేరళ ఇంజనీర్లు అభిప్రాయ పడు తున్నారు.

———:o:———

బెంగుళూరు, ఆగస్టు 11 : శ్రీ టి. దాసప్ప దయప్ప 42 కర్నాటక వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ హానీ అధ్యక్షుడు కన్నడ దినపత్రిక ప్రజావాణి సీనియర్ రిపోర్టరు గుండెపోటువల్ల స్థానిక ఆసుపత్రిలో నేడు మరణించారు.

బీహార్‌లో వరదల ఉధృతి : కొన్నిచోట్ల రైళ్ల నిలుపుదల

పాట్నా, ఆగస్టు 11 : బాలసాహి గ్రామం సమీపంలో హాయాఘాట్, తల్వారా రైల్వే స్టేషన్ మధ్య రైలుమార్గం వరద నీట మునిగిపోవు కారణంగా నేటి ఉదయం దర్భాంగా, సమస్తిపూర్ మధ్య రైళ్ల రాకపోకలు నిలుపు చేశారు.

దర్భాంగా నుంచి వస్తున్న ఒక రైలును హాయాఘాట్ వద్ద ఆపివేశారు.

తల్వార్ పంచాయితీలోని శోభాపట్టి గ్రామంలో కరకట్టకు గండి పడడంతో వరద నీటిలో యిద్దరు కొట్టుకుపోయారు.

సమస్తిపూర్, ముజఫర్‌పూర్‌ల నుంచి దర్భాంగాకు రోడ్డు, రైలుమార్గాలు తెంచివేయబడి ఉన్నాయి.

———:o:———

బెంగుళూరు, ఆగస్టు 11 : కర్నాటక శాసన సభ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభమై ఈ నెలాఖరు వరకు జరుగనున్నవి.

ప్రత్యక్ష చర్యకు కళాశాల అధ్యాపకుల సంఘ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 11 : ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న తాత్కాలిక అసిస్టెంట్ టీచర్లకు సర్వీసులను నెల రోజులలోగా క్రమబద్ధం చేయవిచో, తెలంగాణా అధ్యాపకులలో కలిసి ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని నేటి ఉదయం ఇక్కడ సమావేశమైన ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులసంఘం(అం.ధ్ర)కేంద్రకార్యవర్గం నిర్ణయించింది.

శ్రీ బి. చెన్నకేశవరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ కళాశాలల ఆధ్యాపకులకు యు.జి.సి. స్కేళ్ళ అమలుకు సూత్రప్రాయంగా ప్రభుత్వం నిర్ణయించాలని కూడ ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

అంగోలాలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు : పోర్చుగల్ ప్రతిపాదన

లిస్బన్, ఆగస్టు 11 : అంగోలాకు స్వాతంత్ర్యమివ్వడానికి పోర్చుగల్ ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన అంగోలా జాతీయ విమోచన సంఘటన తిరస్కరించింది.

అంగోలాలో పోరాటం నిలిచిపోయి మిశ్రమ ప్రభుత్వం ఏర్పడాలని, దీనిలో శ్వేత జాతీయులకు, వివిధ జాతీయ విమోచనా సంస్థలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని పోర్చుగల్ ప్రతిపాదించింది.

నిండరవందలకా పుంజీ గ్రూపులకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి తాము వ్యతిరేకమని అంగోలా జాతీయ విమోచన సంఘటన ఒక ప్రకటనలో తెలియ జేసింది. ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే దేశంలో అరాచకం జన్మించిన ఈ ప్రకటనలో పేర్కొన్నది.

———:o:———

రక్తసంబంధం గల దంపతుల పిల్లలకు వినికిడి లోపం

మైసూరు, ఆగస్టు 11: రక్తసంబంధం వున్న సంబంధాలను చేసుకున్న భార్యాభర్తలకు పుట్టిన పిల్లలనే ఎక్కువగా చెవుడు, వినికిడి లోపం వస్తున్నట్లు ఇక్కడి అఖిలభారత వాక్ శ్రవణ సంస్థ పరిశోధనలో తేలింది.

రేడియో ద్వారా ప్రజలు వినికిడి శక్తిని పరీక్షించే ఒక కొత్త పద్ధతిని కనిపెట్టినట్లు ఈ సంస్థ తెలుపుతోంది. ఈ పద్ధతిప్రకారం బయం నాలికకు ఇక్కడ్లోకూచొని రేడియో వింటూండగా వారి వినికిడి శక్తిని తెలుసుకోవడం సాధ్యపడుతుందన్నారు.

———:o:———

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కక్షపెంపు ఇంటూ బారత్‌లో బ్రిటిషు కుట్ర స్వాతంత్ర్య దినోత్సవమాడు తమ పార్టీ ఆఫీసు బారియ ఏరాలాన్ని ఆవిష్కరించగలదని తమిళనాడు సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ దురైదాబు ప్రధానికి లేఖ వ్రాశారు.

స్టీమర్‌తో పడవ ఢీ: 23 మంది దుర్మరణం

ఢాకా, ఆగస్టు 11 : 40 మంది ప్రయాణికులతో ఒక నాటు పడవ గత శుక్రవారం నాడు గాయ్‌బంధా సమీపంలో లంగరు వేసివున్న ఒక స్టీమర్‌ను ఢీకొని తునాతునకలై మునడంవల్ల 23 మంది గల్లంతు అయ్యారని "డైలీ బంగ్లా" తెల్పింది.

సైనిక, పోలీసు సిబ్బంది, ఆ పడవలోని 17 మంది ప్రయాణికులను రక్షించారు.

గల్లంతు అయిన ప్రయాణికులఆచూకీ తెలియ లేదు.

బూరీగంగాకు వరద : ఢాకాలో కొన్ని ప్రాంతాలు మునక

బంగ్లాదేశ్‌లోని పెక్కు జిల్లాలలో వరదలు ఉగ్రరూపం దాల్చినప్పటికీ. బూరీగంగానది వరదలు ఢాకా నగరంలో చాలా ప్రాంతాలను ముంచివేశాయి. సుమారు లక్ష మంది జనం నిర్వాసులు అయ్యారు. ముఖ్యమైన రోడ్లు, వీధులు, సహా పాత, కొత్త ఢాకాలు రెంటిలోనూ చాలా ప్రాంతాలలో నడుంలోతునీరు నిల్వవున్నది. మురికివాడలలో నివసించే పేదవారి జనం సహాయక శిబిరాలకు వెడు తున్నారు.

మొన్నటి వరకు మరణించిన 51 మంది సహా దేశవ్యాప్తంగా వరదలవల్ల మరణించిన వారి సంఖ్య 1177 కి పెరిగింది. వరదలు తీసిన తరువాత, కలరా, తదితర వ్యాధులవల్ల వందలకొద్దీ మంది మరణించవచ్చునని భయపడుతున్నారు.

భారత రెడ్‌క్రాస్ సంఘ సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : రెడ్‌క్రాస్ సంఘాల సమితి, బంగ్లాదేశ్ రెడ్‌క్రాస్ సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని భారత రెడ్‌క్రాస్ సంఘం బంగ్లాదేశ్ వరద బాధితుల సహాయార్థం సహాయాన్ని అందజేస్తున్నది.

భారతరెడ్‌క్రాస్ సంఘం, భారత ప్రభుత్వం సమిష్టిగా ఈ సహాయాన్ని సంపుతున్నాయి.

పంచనీటిని శుభ్రపరచే మూడు లక్షల మాత్రలు, 10 వేల దీపాలు, 10 వేల లాంగీలు 5 వేల ప్రాంక్‌లు, చొక్కాలు, 18 టన్నుల పోషకవిలువ పదార్థాలు, 100 గుడారాలు సంపుతున్నారు. ఇండియన్‌ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ సరుకులను ఉచితంగా విమానాలలోఢాకాకు తరలిస్తుంది.

బీహారు ముఖ్యమంత్రికి పార్టీ నాయకునికి విభేదాలు

పాట్నా, ఆగస్టు 11: ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ ప్రజల ముందుకు కాని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముందుకు కాని రావడం లేదని , మరో వంక ఆయన బొంబాయి నుండి వెలువడే కాంగ్రెసు అనుకూల వారపత్రిక బీహారుకు చెందిన కొందరు పునర్జీవిత కాంగ్రెసు నాయకులపై దుష్ప్రచారం పోయడానికి సాయపడుతున్నారని బీహారు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సీతారాంకేసరి ఎం. పి. ఆరోపించారు.

ఆయన మొన్న ఇక్కడ అత్యవసరంగా పత్రికా ప్రతినిధులను సమావేశపరిచి ఈ విషయంలో శ్రీ గఫూర్ భూమికను గురించి కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి తాను ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ బొంబాయి వారపత్రిక పేరేమిటో శ్రీ కేసరి తెల్పలేదు. ఈ వారపత్రిక ఆగస్టు 3వ తేదీ సంచికలో సంపాదకుడు ఒక వ్యాసంవ్రాస్తూ బి. పి. సి. సి. అధ్యక్షుణ్ణి తీవ్రంగా విమర్శిస్తూ ఒక పాట్నా వార్తా పత్రిక ప్రచురించిన వార్తను ఉదహరించారు.

బీహారు ప్రభుత్వం ఈ వారపత్రికకు ఎన్నో కాపీలు కొంటున్నదని, దానికి జరీబైన ప్రకటనలు ఇస్తున్నదని, ఇది ఎంతో అసుచితంగా వున్నదని శ్రీ కేసరి తెల్పారు. ప్రజలకు దూరంగా గడిపే బడులు ప్రజల మధ్యకు వెళ్లి జనసంగ సమావేశాలలో ప్రసంగించాలని తాను ముఖ్యమంత్రికి లేఖ వ్రాసినట్టు ఆయన చెప్పారు.

జనకు పెన్షనరీటీ మద్దతు వుంటే తాను ముఖ్యమంత్రిగా కొనసాగాలా, వద్దా అనేది చెప్పవలసింది శ్రీ గఫూరేనని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెల్పారు. కాంగ్రెసు క్రమశిక్షణ కల పార్టీ అని, నాయకత్వం సమస్య అధిష్ఠానవర్గం అనుమతి లేకుండా పరిష్కరించబడదని ఆయన చెప్పారు.

బొగ్గుగని ప్రమాదంలో ఇద్దరు కార్మికుల మృతి

కొత్తగూడెం, ఆగస్టు 11 : కొత్తగూడెంలోని ఒకబొగ్గుగనిలో గతరాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు గని కార్మికులు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వీరు గనిలోపల పనిచేస్తుండగా పైభాగం కొంతకూలి ఈ ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదంలో టంగుటూరి సామ్యూలుఅనేకార్మికుడుఅక్కడికక్కడేమరణించాడు. బొక్కా కృష్ణమూర్తి అనే మరొక కార్మికుడు ఆసుపత్రికి తీసుకు వెడుతుండగా దారిలో మరణించాడు. మరొక కార్మికుడు సుభాష్‌కు రెండుకాళ్లు తెగిపోయాయి. అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రీసుకు వెళ్లారు. అతని పరిస్థితి ప్రమాదంగా వుందని తెలుస్తోంది. స్వ.వి.

———:o:———

రాష్ట్రపతి పదవికి పోటీ : శ్రీ చౌదురి వివరణ

తిరువేంద్రం, ఆగస్టు 11 : రాష్ట్రపతి పదవికి ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ దిదీప్ కుమార్ చౌదురి నేడిచ్చిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తన అభ్యర్థిత్వం రాష్ట్రపతి పదవికి ఏకాభిప్రాయ నిర్ణయం కావాలన్న వాంఛకు విఘ్న మేకాక, ఈ నాడు జాతీయ సంక్షోభాలు నిర్వహింపబడు తున్న తీరుకు సామ్యాపారువి నిరసనకు గురుత్వగా పరిగణించవలసి వుంటుందన్నారు.

స్థానిక ప్రెస్‌క్లబ్ ఏర్పాటుచేసినసభలోమాట్లాడుతూ శ్రీ చౌదురి ప్రసంగిస్తూ రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయంలో జాతీయాభిప్రాయాన్ని తెలుసుకొనలేక పోవడానికి బాధ్యత ప్రతిపక్షాలది కానేకదని స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి రెండవ కుమారుడు సంజయ్ గాంధి. ఆయన వివాహ హామీ పత్రం కు సంబంధించి కుమారి మేనక

భరత్‌పూర్‌లో పోలీసు కాల్పులు: ముగ్గురి మృతి

భరత్‌పూర్, ఆగస్టు 11 : భరత్‌పూర్ వ్యాగన్ స్పాట్‌లోని చెందిన కార్మికులు సంఘపు చిహ్నాలెగురు చేయడానికి పోలీసులు నిరాకరించడం కాల్పులు జరుపడంలో ముగ్గురు చనిపోయారు. ఇద్దరు గాయపడ్డారు.

ఈ కార్మికులు సంఘపు స్పాట్‌లో కార్యాలయం విభాగాన్ని స్వాధీనపరచుకోవాలని, జరుపుతూ లోపలికి ప్రవేశించాలని ప్రయత్నించారని అధికారులు చెబుతున్నారు.

కార్మికులు పూర్తివేతనం చెల్లింపును కోరగా, వేతనాల స్తంభన ఆర్డినెన్సుప్రకారం వేతనం చెల్లించగలమని అధికారులు చెప్పారని కూడా ఆ వీడియో ఈ సంఘటన జరిగిందని కూడా అంటున్నారు.

భక్కడ నుంచి భరత్‌పూర్‌కు అదనపు పోలీసు బలాలు పంపించారు. పరిస్థితి అదుపులో వున్నట్లు అధికారులు ప్రకటించారు.

'74-75లో రు300కోట్ల మేరకు అప్రాధాన్య ప్రణాళిక కార్యక్రమాలలో కోత విధింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : ద్రవ్యోల్బణ నిరోధ కార్యక్రమంలో భాగంగా 1974—75 లో ప్రభుత్వ ఖర్చును తగ్గించటానికి తీసుకుంటున్నదృష్టిలో గురించి కేంద్రఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ లోకసభలో పార్లమెంటులో ఒక ప్రకటన చేయగలరని అనుకొంటున్నారు. ప్రభుత్వ ఖర్చు తగ్గింపు ముఖ్యంగా తక్కువ ప్రాధాన్యతగల అభివృద్ధి కార్యక్రమాలను విరమించటంద్వారా జరుగుతుందని భావిస్తున్నారు.

అప్రాధాన్యత కార్యక్రమాలలో కోత విషయంలో గత కొద్ది రోజులుగా కేంద్ర మంత్రిత్వశాఖల మధ్యచర్చలు సాగుతున్నాయి. కేంద్ర బడ్జెటులో లోగా సంవత్సరంలోటును 126 కోట్ల రూపాయలకు కనిష్ఠం చేయటానికే లోగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రణాళికేతర కార్యక్రమాలలో చెప్పుకోదగినంత కోత వుండదనే భావిస్తున్నారు. ఒక్కరక్షణ శాఖ ఖర్చుమీద లోగా ప్రణాళికేతర కార్యక్రమాలన్న ప్రణాళికను సవరించటం చేయటానికే ఉద్దేశించబడినది. అదీగాక ప్రస్తుతం పద్దుల రివాయితీ పద్ధతి ప్రకారం ఒక సంవత్సరంలో ప్రణాళిక కార్యక్రమంగా పేర్కొన్న అంశం మరుసటి సంవత్సరం ప్రణాళికేతర కార్యక్రమంగా మారిపోతుంటుంది.

ప్రభుత్వ యంత్రాంగం ఖర్చులో కొంత పొదుపునకు చర్యలు తీసుకున్నప్పటికీ, మొత్తం మీద ప్రణాళిక కార్యక్రమాల తగ్గింపు ద్వారానే ఖర్చు తగ్గించడానికే ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తున్నది. ఎంత మేరకు లోగా కోత ఉంటుందో తెలియదు కాని సుమారు లోగా కోత మొత్తము 200 కోట్ల నుండి 300 కోట్ల వరకు ఉంటుందని అనుకొంటున్నారు.

పాండిచెర్రి ఉద్యోగుల నిరసన దీక్ష

పాండిచేరి, ఆగస్టు 11 : కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచెర్రిలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వరంగం పరిశ్రమలకు చెందిన అనేక సంఘాలకు చెందిన 500 మంది ఎన్. జి.వో.లు మూడవ నేతల సంఘం నిర్ణయాలు అమలులో ఆలస్యానికి నిరసనగా రెఫ్రెండెంట్ గవర్నరు నివాసగృహం రాజనివాస్‌కు ఎదురుగా నేడు ఒక రోజు నిరాహారదీక్ష నేడు ప్రారంభించారు.

కరైకాల్ ప్రాంతానికి చెందిన 12 సంఘాలలోని 200 మంది ప్రభుత్వోద్యోగులు కరైకాల్ ప్రాంతాధికారి గృహముందు నేడు ఒక రోజు నిరసన నిరాహారదీక్షను ప్రారంభించారు.

అలెప్పీలో అల్లర్లు

అలెప్పీ, ఆగస్టు 11 : విద్యార్థుల అల్లర్లు కారణంగా స్థానిక ఎస్. డి. కళాశాలను వారం రోజులపాటు కళాశాల అధికారులు మూసివేశారు.

గత వారం విద్యార్థులలో రెండు వర్గాలు, వారి సమర్థుడాల్లకు మధ్య జరిగిన సంఘర్షణలో నిజుగురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ సంఘటనల నందర్భంగా 7 గురిని పోలీసులు అరెస్టు చేశారు.



మధ్యప్రదేశ్ లో వందకు పైగా బియ్యం మిల్లులపై దాడి

రాయ్‌పూర్, ఆగస్టు 11: పెద్దఎత్తున సాగుతున్న దాడి ఏగేటు, ఇతర రాష్ట్రాలకు బియ్యం రాకుండా నిరోధించేందుకు రాయ్‌పూర్ జిల్లాలోని వందకు పైగా బియ్యం మిల్లులపై పోలీసు అధికారులు నిన్న దాడి చేశారు.

ఛత్తీస్‌గఢ్ ఈ దాడులు విదేశాలలో జరిగినవి, బియ్యం నిల్వ యజమానులు నిల్వ చేయడం చేయరాదనే రికార్డులను, రిజిస్టర్లను బ్యాక్‌లేడ్‌లో నిర్వహించ వలసినదిగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఆహార శాఖ మంత్రి శ్రీ రాధాకృష్ణ వైద్య విధించారు అన్నారు.

ఛత్తీస్, రాజనాంద్‌గావ్, బిలాస్‌పూర్ జిల్లాలలో కూడా ఇలాంటి దాడులే జరిగినట్లు [illegible] వుంటాలు గాని, వివరాలు విడివిడి [illegible]

[illegible] రాయ్‌పూర్‌లో దాడి చేసిన బియ్యం మిల్లులలో మధ్యప్రదేశ్ బియ్యం మిల్లుల సంఘం కార్యవర్గ సభ్యులకు చెందిన మిల్లులు కూడా ఉన్నాయి.

రాష్ట్ర ఆహార, రెవిన్యూ, వ్యవసాయ, సహకార శాఖల ఉన్నతాధికారులతో కూడిన బృందాలు ఈ దాడులు జరిపాయి. డిప్యూటీకమిషనర్ నేతృత్వాన డిప్యూటీ కలెక్టర్లు, పోలీసులు కాకి లోడ్డాడ్డారు.

ట్రయినింగ్

లేడియోమెకానిక్స్, స్టేషన్‌మాస్టర్లు, టెలిగ్రఫిస్టు,సిగ్నలర్లు,వైర్‌లెస్ ఆండ్ టెలిఫోన్‌ఆపరేటర్స్, ఎలక్ట్రిషియన్, మోటార్ డ్రైవింగ్ కండెక్టర్ ఉద్యోగాలకు శిక్షణ. మిరాలకు25 పైసల స్టాంపు పంపుము.

A. P. T T College (Recognised) Tilak Road, Tirupati.

జ్యోతిషము

రాబోవు 12 నెలల అదృష్టం

కార్డుపై మీ పేరు, తండ్రిపేరు, పండుపేరు, సుమారువయస్సు,మీఅడ్రసు పంపితే, పంతులుతరాలుగావస్తున్నవేద జ్యోతిష్యములో వ్యాపారం,వృత్తిఉద్యోగ,ఆరోగ్యం, అాబరీ,ధన అదృష్టం వగైరాలు నెలవారీగావాసి వి. పి. చేయబడును. రు 2.40 (పంచు విభ్రాది ఎం. శాస్త్రి (బి.ఏ), జ్యోతిష పండితులు, పిత్తూరుపేట, గుంటూరు—1 ఎ. పి.

కనపడుటలేదు

కనుమర్లపూడి ఆదిశేషయ్య, చెరుకూరు వయస్సు 45 సంవత్సరములు. ఎత్తు 5 అడుగులు. నల్లగా వుంటాడు. కొద్దిగా గూని పళ్లుఎత్తు. గుండ్రటి మొహం, గుంటకళ్లు 10—7—74నుండి కనిపించుటలేదు. ఆచూకీ తెల్సినవారికి తగినవిధంగా బహుమతి ఇవ్వగలము. కనుమర్లపూడి సుబ్బారావు, చెరుకూరు, వయపొన్నలూరు,కందుకూరితా.,ప్రకాశంజి.

కనపడుటలేదు

షేక్ నాగూరుమీరా కుమారుడు ఖాదరు పల్లి మంగళవారం ఇంటినుండి పోయినాడు. అతనిఆరవేతుల ఖద్దరు చొక్కాతో ఉన్నాడు. 15 సం.లవయసు. చామనచాయ. ఆచూకీతెలిసిన వారికి తగిన బహుమతి యివ్వబడును.

షేక్‌నాగూరుమీరా (జంగిల్)
కొప్పరు (పోస్టు)
గుంటూరు (జిల్లా & తా.)

సహకార సంస్థల బుంకాలు త్వరగా చెల్లింపు: మంత్రి అభ్యర్థన

గుడివాడ, ఆగస్టు 11 : దేశంలో మనం శ్రేయోరాజ్యంస్థాపించాలనిఅనుకుంటూముప్రతి ఒక్కరికిలర్థికసాంఘికన్యాయంచేకూర్చి బలహీన వర్గాలను మెరుగుపడేటే శ్రేయోరాజ్యస్థాపన సాధ్యపడదని నిన్న కృష్ణాజిల్లాలో కృష్ణాజిల్లా కోఆపరేటివ్‌సెంట్రల్‌బ్యాంక్ బ్రాంచి ప్రారంభోత్సవ సందర్భంగా సహకార శాఖామంత్రి శ్రీ బత్తెనసుబ్బారావు చెప్పారు.

శ్రీ బత్తెన హాట్లాడుతూ మన దేశం వ్యవసాయక దేశం. రైతుల ఆర్థిక పరిస్థితి పటిష్టంగా ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ క్షేమంగా ఉంటుంది. రైతుకు అవసరమైన ఆర్థిక వనరులు, సహకారోద్యమాలతో సహకారసంఘాలద్వారా సమకూర్చేదాన్నారో సహకారసంఘాలు రైతులకే కాకుండా అనేక రంగాలలోవ్యాపించి రిక్షాలు, కృష్ణపుర వృత్తి మొదలగు సంఘాలకు సరుకు సాకర్యం చూస్తున్నవి.

సంవత్సరమునకు 25 కోట్ల రూపాయలు త్రిగ్గాల బుణాల క్రింద పరో 24 కోట్ల స్వల్పకాల బుణాల క్రింద రైతులకు వసతి కల్పిస్తుంది. దాని పరిధి చెల్లింపులోరైతులు విఫలులవుతున్నారు. ఈ బుణాల చెల్లింపు త్వరగా పూర్తి అయితే సరుకు ఎక్కువబుణాలు ఇవ్వడానికి అధికారులు కృషి చేస్తున్నారు.

సహకార సంఘాల మీద వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ అధికార, అనధికారులు కొందరు తప్పులు చేసినంత మాత్రాన సహకార వ్యవస్థ నేయక అయినదనటం సమంజసం కాదు. ఈ విమర్శలను పోగొట్టి ఈ సంస్థను తీర్చిదిద్దే బాధ్యత మీ అందరిమీద ఉన్నదన్నారు.

ఎం. ఎల్. ఎ. శ్రీ రాజారావునాథం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పిన్నమనేని కోటేశ్వరరావు, ఘంటాకృష్ణమూర్తి, అప్పికట్ల జోసెఫ్, కమ్మిలిఅప్పిరావు, ఎ. ఆలోక్ నారాయణ, ఎ. బాబూరావు, ఉప్పలపాటికృష్ణమూర్తి సహకార సంఘాలపై మాట్లాడారు.

వోర్డ్రాప్పు తగ్గించటంలో బ్యాంక్ బ్రాంచీలు పెంచి వ్యాపారం పెంచే దక్షతగల ఆఫీసరుగా శ్రీ డి. జె. సుభాకరరావు సేవలను పత్రికలు, మంత్రి కొనియాడారు.

పిక్పిడ్ డిపాజిట్లను శ్రీ బత్తెనసుబ్బారావు, బంగారంపై లోనులో శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రారంభించారు. శ్రీ యర్రగొని వెంకటేశ్వరరావు వేడుకమీద ఆశీనులై, శ్రీ డి. జె. సుభాకరరావు స్వాగతం చెప్పారు. పుదురోపల్లి సర్పంచ్ శ్రీ కోడూరు వెంకటేశ్వరరావు మంత్రికి సన్మానపత్రం అందజేశారు. పీడ్ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ శ్రీ విశ్వనారాయణగందిన సమర్పణచేశారు. స్వ.వి

———:o:———

పారయూర్, ఆగస్టు 11 : ట్రాంక్విబార్ కోస్తా ప్రాంతంలో ఎప్పుడూ లేనంతగా ఇంత వరకు వేడిగాలులు వీస్తూవేసవిలాగా ఉంది. కాని గతరాత్రి నుంచి ఉరుములతో స్వల్పంగా వర్షంపడింది. మెట్ట పంటలకు ఈ వర్షం మోయుకారి కాగలదని ఆశిస్తున్నారు.

EDUCATIONAL

సిద్ధ హోమియోపతి, అల్లోపతి కోర్సులు (వరుగాన పాసు ద్వారా) Practicals కూడా జరుగును. ప్రవేశము ఉచితము.
AMTC, Madras - 21.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు :— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియో ఎర్స్ పెకండ్ లైన్ 3 181 మౌంట్ రోడ్ మద్రాసు- 600002.

పేరు మార్పు

నెలూరు జిల్లా, వెంకటగిరి తాలూకా రావు రన్నుడు జోరేపల్లి పోలయ్య కుమారుడు స్వామిదాసు P. om. వయస్సు 25 ను లుకమీదట సుదన్‌మోహన్‌గా పిలువబడవలయు నని యిందుమూలాన తెలియజేయడమైనది.
జోరేపల్లి స్వామిదాస్
(నివాసము : వెంకటగిరి టౌన్, నెల్లూరు జిల్లా

భారత ప్రభుత్వము
అఫ్‌షోర్ ఫిషింగ్ స్టేషన్, కాండ్ల.

నిర్ణయించిన రేటు మీద 1 సంవత్సర కాలము అఫ్‌షోర్ ఫిషింగ్ స్టేషన్‌కు చెందిన ఫిషింగ్ వెసల్సు ద్వారా మన పైదింపబడిన చేపలను కొనుటకు గాను సీలు వేసిన టెండర్లు రేపే 5—9—1974 సా. 3 గంటలవరకు అసిస్టెంట్ డైరక్టర్, అఫ్‌షోర్ ఫిషింగ్‌స్టేషన్, కాండ్లవారిచే అప్పగింపబడుచున్నవి. టరావత్తు రు. 6000. విజయము పొందిన టెండరరు సగదుపాలిమాగా రు. 6000 లు డిపాజిట్ చేయవలెను. మరియు భారత ప్రభుత్వములో ఎగ్రిమెంట్ చేసుకొనవలెను. ఇతర షరతులు సమానము గాన ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీలకు మరియు ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీలకు ప్రాధాన్యత యివ్వబడును. చేపలరోని జాతులు, వివరములు కల్గిన టెండరు ఫారములు సైఆఫీసు నుండి పొందవచ్చును.

DAVP—539 (37) 74

నైవెల్లి ప్రాజెక్టు ఇంజనీర్ల సమ్మె

మద్రాసు, ఆగస్టు 11 : దక్షిణఆర్కాట్ జిల్లాలోని నైవేలి లిగ్నయిట్ ప్రాజెక్టుకు చెందిన 1200 మంది జూనియర్ ఇంజనీర్లు ఇతర సాంకేతిక నిపుణులు హెచ్చు వేతనాలు కోరుతూ నేటి ఉదయం నుంచి సమ్మె ప్రారంభించారు.

దీనిలో ఈ ఫ్యాక్టరీలోని కొన్ని విభాగాలను మూసివేయవలసి వచ్చిందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఎక్కువ ఉత్పత్తి కూడా తగ్గించామని, ఏ నిముషాన అయినా విద్యుత్‌ఉత్పత్తి నిధాగాన్ని మూసివేయవలసి వస్తుందని ఈ ప్రాజెక్టు నిర్వాహకులు పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

దేశరక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వ రంగానికి చెందిన ఈ ఫ్యాక్టరీలో సమ్మె నిషేధించబడింది. ఈ సమ్మె సందర్భంలో ఆరు సరిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఇక్కడ సమ్మె చేస్తున్న సంఘాలవారు అన్నా డి. ఎం. కెకు చెందినవారని చెప్పబడుతున్నది.

జిల్లాకలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు ప్రస్తుతం నైవెల్లిలో పరిస్థితి పున్నారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నట్టు తెలుస్తున్నది.

———:o:———

సైప్రస్ పరిస్థితి: వాల్డ్‌హెమ్ ప్రకటన

జెనీవా,ఆగస్టు 11 : సైప్రస్‌లో సైనిక పరిస్థితి మెరుగుపడిందని, రాజకీయ పరిస్థితి ఇంకా క్లిష్టంగానే ఉన్నదని సమితి ప్రధాన కార్యదర్శి కుర్ట్‌వాల్డ్‌హెమ్ విన్నఇక్కడ పత్రికల ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

సైప్రస్‌లో పోరాటం నిలిచి పోయిందని, ఇప్పుడిక రాజకీయ పరిష్కారం సాధనకు అన్ని పక్షాలవారు కృషి చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

భద్రతామండలి తీర్మానాలను సైప్రస్‌లో పూర్తిగా అమలు పరచడం అవసరమని రష్యా కోరుతున్నదని ఆయన తెలిపారు.

అమెరికా విదేశాంగ విధానం మారదు: పరిశీలకుల భావన

వాషింగ్టన్, ఆగస్టు 11 : అమెరికా అధ్యక్షుడు హారిసిందువల్ల అమెరికా విదేశాంగ విధానం ముఖ్యంగా దక్షిణాసియాపట్ల దాని విధానం మారబోదని తెలుస్తున్నది.

కొత్తప్రభుత్వ హయాములో కూడా సైనిక విదేశాంగ విధానంలో ప్రస్తుత వ్యూహ కొనసాగుతుందని భావిస్తున్నారు.

పోర్డ్ మంత్రివర్గంలో విదేశాంగమంత్రిగా కొనసాగడానికి కిసింజర్ అంగీకరించారు. దీన్ని బట్టి ప్రపంచ సమస్యలపై అమెరికా ప్రభుత్వ వైఖరి ఇప్పటిలానే కొనసాగుతుందని భావించవచ్చు.

విదేశాంగ వ్యవహారాలపై పోర్డ్‌కు మోజు లేదని అంటున్నారు. అంటర్జాతీయ వ్యవహారాలలో కిసింజర్‌దే పైచేయిగా వుండగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

పోర్డ్‌హయాములో కూడా అమెరికా, రష్యా మధ్య సామరస్యం కొనసాగగలదని అంటున్నారు.

నిక్సన్ పదవిలో కొనసాగడమే యుద్ధనష్టకు ఇష్టపడని కాని యిప్పుడు ఆయన వైదొలగినా కిసింజర్ విదేశాంగమంత్రిగా వున్నంతవరకు అమెరికాలో తమ సంబంధాలు దెబ్బతినబోవన్నారని రష్యన్లు భావిస్తున్నట్లు పేర్కొనబడింది.

బ్రిటన్ మిడ్లో వారోపోని పరిశీలకులేమో నిక్సన్ ప్రభుత్వంతో సత్సంబంధాలు లేవు. అందువల్ల నిక్సన్ వైదొలగడంపట్ల ఈ దేశాలు విచారం తెలుపలేదు.

ఇజ్రేల్ సైనికంగా పటిష్టం కావాలని పోర్డ్ అభిప్రాయం. అందువల్ల పశ్చిమ సిరియా చుట్టూ పోర్డ్ విధానాలు ఎలాంటి ప్రభావాన్ని కలిగిస్తాయో వేచిచూడాలి.

భారత ఉపఖండంలో పాకిస్తాన్ సైనిక నియంత్రణలో వుండాలని నిక్సన్ ఆదేశించారు. నిక్సన్ వైఖరిని అమెరికాలోనే చాలామంది ఖండించడంతో బంగ్లాదేశ్‌గురించి పాకిస్తాన్‌కు మారణాయుధాలు పంపరాదని నిర్ణయించారు. అంటర్జాతీయ ప్రస్తుతానికి ఈ విధానమే కొనసాగుతుందని భావించవచ్చు.

పోర్డ్‌భావిపట్ల సుహృద్భావంకలవాడని అమెరికాలోని భారతరాయబారి టి. ఎన్. కౌల్ అన్నారు.

ఉత్తర వియత్నాంలో

నిక్సన్ రాజీనామాచేయగా ప్రకటన రాగానే వియత్నాంలో సైనిక దళాలు అప్రమత్తంగా వున్నాయని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ ఉత్తర్వు జారీ చేశారు.

విస్కాకోడేరు వంతెన

దూలాలకు బీటలు

భీమవరం, ఆగస్టు 11 : విస్కాకోడేరు వంతెన దూలాలు రెండు దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పేల్చూరు కాలువపై 70 సంవత్సరాల క్రితం యీ వంతెన నిర్మించబడ్డ తెలుగు నిది. విశాఖపట్నం, కాకినాడ రాజమండ్రి బస్సులను మచ్చిపురం ద్వారా మళ్లించారు.

రాష్ట్రపతి గిరికి టిటో శుభాకాంక్షలు

బెల్‌గ్రేడ్, ఆగస్టు 11 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 80వ జన్మదినోత్సవ సందర్భంలో తన శుభాకాంక్షలు తెలుపుతూ యుగోస్లావియా అధ్యక్షుడు జోసెఫ్ టిటో విన్న సందేశం పంపారు.

మహోత్తరమైన సంప్రదాంతా
రోక్త నేగ సమహూతా
తనను విడిచివెళ్లిపోతున్నానని కలతపడింది. నీళ్లతో కళ్లు పూర్ణకుంభాలయిపోయాయి. గొంతు బొంగురు పోయింది. దుఃఖం మూర్తీభవించినట్టయిపోయింది. వణకనారంభించింది.

మహామహాదాన దతస్త్రీరా
సభాగ్యేసి రంబుకాసే! 34
యుద్ధర్థ్యసి రఘుపాలాంతం
రాపిం కమలలోచనం
అర్థ్యణంజ మహాభాగం
దేవరం మే యశస్విదన్ 35

నాయనా! నాయనందనా! నీవు ఎంత భాగ్యశాలివి! ధి వ్యసుం దర మహార్తిని శ్రీరామునీ, లక్ష్మణుని నా మరది లక్ష్మణుని చూడడానికి వెళ్తున్నావు. కనుల పండువుగా ఆ పుండరీకాక్షుణ్ణి, లయన కమ్మనుడు లన్నివిధాలా అన్నకు తగినవాడు సౌమిత్రిని చూసి ఆనందించే భాగ్యం కలవాడవు. నాదా సౌభాగ్య దక్షి యింత వరకూ రాలేదు. ఎంత గర్భాగ్యురాలను!!

[సశేషము]

గుంటూరు జిల్లాలో పేదలకు భూములు స్థలాల పంపిణీ

నరసరావుపేట,ఆగస్టు 11: గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య మొన్న సకలేశ్వర్లు, చేబ్రోలు, చల్లగుండ, విప్పర మొదలయిన గ్రామాలకు చెందిన 350 మంది పేదలకు భూమిపట్టాలు, 282 మంది పేదలకు యిండ్ల స్థలాల పట్టాలు చేశారు.

భూమి లేని వ్యవసాయం చేసుకోవలసిందని, వాటిని అన్యాక్రాంతం చేయనందని ఆయన వారినికోరారు. వారు సంఘాలుగా ఏర్పడితే బియ్యం, చక్కెర కోటాలు వచ్చేలా చూడగలమని ఆయన హామీ యిచ్చారు.

తాసిల్దార్ శ్రీ నరసయ్య, ఆర్. డి. ఒ. శ్రీపార్థసారథి కూడా మాట్లాడారు.

———:o:———

పాథమిక పాఠశాలలు లేని గ్రామాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11 : రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలులేని గ్రామాల సంఖ్యలో ఆదిలాబాద్ జిల్లా ప్రథమస్థానంలోను, నల్గొండజిల్లా ద్వితీయ స్థానంలోను, శ్రీకాకుళం జిల్లా తృతీయ స్థానంలోను ఉన్నాయి.

ఆదిలాబాద్ జిల్లాలో 574, నల్లగొండ జిల్లాలో 262, శ్రీకాకుళంజిల్లాలో 240 గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలేనట్లు విద్యాశాఖామంత్రి ఎం. వి. కృష్ణారావు శాసన సభలో శ్రీయుతులు డి.కృష్ణారెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానంలో వెల్లడించారు.

అయితే కృష్ణా, కడప, నిజామాబాద్ నగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ నగరాలలోను అన్నిచోట్ల ప్రాథమిక పాఠశాలలు ఉన్నట్టు అయన తెలిపారు.

———:o:———

సమగ్ర విద్యాబిల్లు: మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 11: సమగ్ర విద్యా బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టడానికి ముందు ఉపాధ్యాయ సంస్థల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు కోరుతూరా అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి.శ్రీకృష్ణ ప్రశ్నించగా లేదు అని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు శాసన సభలో చెప్పారు.

దోమలపాలిటి మృత్యువు వెల్లుల్లి నూనె

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : అయిదు రకాల దోమలను వెల్లుల్లినూనె గుడ్డు దశలో నాశనం చేయగలదు. భారతీయపరిశోధన కేంద్రం శాస్త్రజ్ఞులు ఇద్దరు ఈ విషయం కనిపెట్టారు.

"అయిడెస్", "కులెక్స్" అనే జాతులకు చెందిన దోమలకు వెల్లుల్లినూనె ప్రాణాంతకమైనదని డా. ఎస్.బి.కె. మూర్తి,డా. ఎస్. వి. అమంకర్ జరిపిన ప్రయోగాలు వెల్లడించాయి.

అర్బా (గుడ్డు) దశలోవున్న దోమలను చంపే లక్షగాలుగల ద్రవ్యాలను వెల్లుల్లి నూనెనుంచి వేరుచేయడం జరిగింది. వాటిని శుద్ధిచేసి ఉపయోగించవచ్చు కూడా.

కొత్తగా పెట్టిన దోమగుడ్లను శుద్ధిచేసిన, లేక సూపజన్మైన వెల్లుల్లి నూనె చంపడంలో శక్తివంతమైనదని వారు "ఇండియన్ జర్నల్‌ఆఫ్ ఎక్స్‌పెరిమెంటల్ బయాలజి" అనేపత్రికలోం వారు ప్రకటించారు. ఇళ్లలో కనిపించే ఈగలు, ప్రత్తిపంటకు పట్టే ఎర్రనల్లి వగైరా నూర్ల క్రిమిపులను కూడా ఈ నూనె నాశనం చేయగలదని ప్రయోగాల వల్ల తేలింది.

గాలిలోను, నేలలోను వ్యాపించే ఇతర రకాల సూక్ష్మ క్రిమిలను కూడా ఈ నూనె నాశనం చేయగలదు. అందుకు ఈనూనె చాలాకొద్దిమొత్తంలోనే ఉపయోగించాలి అని ఆ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

అభిరుచులు మారకపోతే మంచి చిత్రాలు రావు

—నటుడు నాగభూషణం వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 11: తెలుగులో సంచలనాత్మకమైన ప్రబోధాత్మక చిత్రాలను నిర్మించిన నిర్మాతలు అర్థికంగా నష్ట పోతున్నారని తెలుగు ప్రేక్షకులకు తమ అభిరుచిని మార్చుకొనకపోతే తెలుగులో మంచిచిత్రాలు రావడం కష్టమని ప్రముఖ తెలుగు క్యారక్టర్ నటుడు శ్రీ నాగభూషణం అభిప్రాయం వెలిబుచ్చారు.

ఇక్కడ స్థానిక తెలుగు చలనచిత్ర సంఘంవారి ఆధ్వర్యంలో జరిగిన నాగభూషణం చలన చిత్రోత్సవం ప్రారంభ సందర్భంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన శ్రీమతి వానిరెడ్డి సీతాదేవి వ్రాసిన సమత నవల ఆధారంగా తాను ప్రజానాయకుడువంటి సందేశాత్మకమైన చిత్రాన్ని స్వంత డబ్బుతో నిర్మిస్తే మన్నం వచ్చిందని శ్రీ నాగభూషణం అన్నారు.

ఇటీవలి తెలుగు దేశంలో ఆడవారి గొప్పతనాన్ని చాటే చిత్రాలు ఎక్కువగా విజయవంతమవుతున్నాయని, అందుకే అనేకమంది ఇతర నిర్మాతలు పలెనే తాము కూడా మామూలు పద్ధతిలో అన్ని బాక్సాఫీసు సూత్రాలతో అటువంటి ఒక చిత్రాన్ని నిర్మిస్తున్నామని శ్రీ నాగభూషణం అన్నారు.

జాతీయ, ప్రాంతీయ సెన్సార్ బోర్డులో పని చేస్తున్న తీరును శ్రీ నాగభూషణం నిశితంగా విమర్శించారు. చలన చిత్రాలంటే ఏమిటో తెలియని వారిని, సినిమాలు ద్వేషించే వారిని పిలిచి ఆ బోర్డులలో సభ్యులుగా చేస్తున్నారని, ఆ సభ్యులు నిర్మాతలను యిబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. సమావేశానికి రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి. మురహరి అధ్యక్షత వహించారు. నాగభూషణం సినిమా నటన కౌశల్యాన్ని ప్రస్తుతించారు.

అంతకు ముందు శ్రీ నాగభూషణంకు సన్మానం జరిగింది.

సంఘ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావు స్వాగతం చెప్పారు. శ్రీ జి.సత్యారావు వందన సమర్పణ చేశారు. కేంద్రమంత్రి శ్రీ బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి, పద్మవెంటు సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య మున్నగు ఆంధ్ర ప్రముఖులు చలనచిత్రోత్సవానికి హాజరయారు. ప్రజా నాయకుడు చిత్ర ప్రదర్శనతో ఉత్సవం ప్రారంభమైంది.

———:o:———

తుంగభద్ర దిగువకాలువ గండ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11: తుంగభద్ర దిగువ కాలువ పైపులకు లరచు గండ్లు పడుతుండడం వల్ల నీటి సరఫరా నిలిచిపోయి పైరులు దెబ్బతింటున్నాయని, అందువల్ల వాటి మరమ్మతులు చేతకోవ్డే విషయం పై సూరు ముఖ్యమంత్రితోను, నీటిపారుదల మంత్రితోను సంప్రతించవలసిందిగా కోరుతూ శాసనసభ్యుడు శ్రీ హెచ్. సత్యనారాయణరావు (ఆదోని) ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు ఒక వినతిపత్రం అందజేశారు.

తుంగభద్ర దిగువ మెయిన్ కాలువ విషయంలో మన రాష్ట్రప్రభుత్వానికి అధికారం లేదు. అందువల్ల ఈ వ్యవహారం విషయంలో కర్ణాటక ప్రభుత్వ సహకారం పొందవలసి ఉంటుంది.

జులై 16 నుండి ఆగస్టు 2 వ తేదీ వరకు దిగువ మెయిన్ కాలువకు మూడు పాడ్లు గండ్లు పడినట్లు శ్రీ సత్యనారాయణ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ మరమ్మతులకు నిధులు కోసం ఆంధ్ర, కర్ణాటక ప్రభుత్వాలు కేంద్ర దుర్భిక్ష నివారణ కార్యక్రమ సంస్థను అర్థించవలసి వుంటుందని కూడా ఆయన పేర్కొన్నారు. కాలువగట్టు జరహానంగా ఉన్నందున ఈ కాలువనుండి ఆంధ్రకు రావలసిన నీరు 740 శతకోటి ఘనపుటడుగులు విడుదల కావడం లేదని కర్ణాటక ప్రభుత్వం చెబుతోందని ఆయన అన్నారు.

మద్రాసులో కరెంట్ "షాక్"కు ఇద్దరి మృతి

మద్రాసు, ఆగస్టు 11 : నిన్న సాయంకాలం ఇక్కడ భారీవర్షం కురిసింది. 13 నం. బాలిక వీధినుండరోతు నీటిలో వెడుతూ పుండగా, ఆ నీళ్లలోఉన్న విద్యుత్‌తీగకు ఆమె కాలు తగిలింది. ఆమె కేకలువిని 33 నం. యువకుడు ఆమె సహాయానికి వెళ్లగా అతనికి కూడావిద్యుత్ షాక్ తగిలింది. అగ్నిమాపకదళంవారు వారిద్దరినీ ఆసుపత్రికి రీసుకువెళ్లగా అప్పటికే వారు మరణించారని చెప్పారు.

రాష్ట్రానికి ట్రాన్స్‌ఫార్మర్ల పరిశీలన

హైదరాబాదు, ఆగస్టు 11: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థవారు రాష్ట్రంలో 132 కె. వి. ఎ. పవర్‌ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేయుగల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి కేంద్రం ప్రాథమిక అనుమతిని మంజూరు చేసింది. సాలుకు 1000 ఎం. వి. ఎ. ట్రాన్స్‌ఫార్మర్లు దీనిలో తయారు కాగలవు. దీనిలో మొత్తం 260 మందికి ఉపాధి లభిస్తుంది.

చిత్ర విచిత్రం

"మాయా మచ్ఛీంద్ర"

ఈ కథను గబ్బిట వెంకటరావు చేతరాయించి, నటరత్న రామారావుకు వినిపించారట. ఆయనకు కథ నచ్చిందట. త్వరగా కాల్‌షీటు యివ్వడానికి అంగీకరించారట.

ఇండియా మహామహులుగా, మాయామచ్ఛీంద్రుడిగా రామారావు త్రిపాత్రాభినయం చేస్తారట. దేవదానవుల యుద్ధం, అమృత మోహనాలు రావడం లాంటి ఘట్టాలను మచ్ఛీంద్రుడి కథలో యిమిడ్చిన గబ్బిటను ఎన్టీ ఆర్ ప్రశంసించారట.

ఈ చిత్రానికి ప్రముఖ హిందీ దర్శకుడు బాబుబాయ్‌మిస్త్రీ ఒప్పుకున్నారట. ఈయన నంటే నందమూరికి చాలా గురితట. ట్రిక్ పద్ధతి ఎక్కువగా వుండడంవల్ల మిస్త్రీ అన్నివిధాలా యీ చిత్రాన్ని నడపగల సమర్థుడు అంటున్నారు పి. ఎస్. ఆర్. పిక్చర్స్ అధినేత పిండుల సుబ్బారావు.

సుమారు సంవత్సరాలక్రితం తెలుగుచిత్రానికి మొగ్గదొడిగిన పిండుల సుబ్బారావుకు రామారావు పారితోషకం చెయ్యడానికి అంగీకరించడం పెద్ద యస్టెట్ అనే చెప్పాలి. ఈస్ట్‌మన్ కలర్‌లో యీ చిత్రం నిర్మిస్తున్నారు.

లోగడ పి. ఎస్. ఆర్. అరు చిత్రాలను నిర్మించియున్నారు. పాంతకులు వస్తున్నారు జాగ్రత్త, రణబేరి, పేదరాశి పెద్దమ్మకథ లక్ష్మీకటాక్షం, సుగుణ సుందరి కథ, త్రిశూలార్క విజయం.

ఈయనకు శుభకటాక్షం లభించుగాక!

దినఫలం

12 8 1974 సోమవారం

శక సం 1896 శ్రావణమాసం 21

★ మేషం:— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ వృషభం:— మీ కార్యక్రమాల్లో అనుకూలమైన హామీలు వస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మిథునం:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాల్లో శ్రమ కుగుతుంది.

★ కర్కాటకం:— రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి.

★ సింహం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ కన్య:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. అనుకూల వార్తలను వింటారు. ఆరోగ్యం బాగుంటుంది.

★ తుల:— ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

★ వృశ్చికం:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.

★ ధనుస్సు:— మీరు అనుకొనేది ఒకటి అరిగేది మరొకటి కావచ్చును. దైవ కార్యాలు నెరవేరతాయి.

★ మకరం:— సంతానానికి స్థాయంతోషాలు లభిస్తాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

★ కుంభం:— మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. బంధుమిత్రులను కల్పుకొంటారు.

★ మీనం:— వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి.

-మహేష్

డాక్టరు కబుర్లు

పెప్టిక్ - అల్సర్ - 1

గతవారంలో కడుపునొప్పికి కొన్నికారణాలు వివరించాను. అన్నిటిలోకి చాలా తరచుగా ఏర్పడేది, చాలా మంది బాధపడుతున్నది— జీర్ణకోశము, దానిక్రింది భాగమైన 'డుయోడినం' లోను ఏర్పడే పుండు.' (అల్సర్).

'పెప్టిక్ అల్సర్' అనే ఈ రెండు భాగాలలో ఏర్పడగల పుండుకి కలిపి వైద్యులు వాడే పదం. కడుపు (జీర్ణకోశము)లో మాత్రమే ఏర్పడే పుండుని 'గాస్ట్రిక్ అల్సర్' అని, చిన్న పేపుల మొదటి భాగమైన "డుయోడినం"లో మాత్రమే ఏర్పడే పుండుని "డుయోడినల్ అల్సర్" అని వైద్యులు వ్యవహరిస్తారు.

ఒక కుటుంబం పెద్దలకు ఈ రోగం ఉంటే వారి పిల్లలకి— పెద్ద అయిన తర్వాత ఈ రోగం రావచ్చును.

"ఎ—బి—ఒ" అనే రక్త గ్రూపుల ఉన్నవారిలో— 'ఒ' అనే రక్త గ్రూపువారి ఈ రోగం ఎక్కువగా వస్తున్నది. ఈ రావటానికి ఇంతవరకూ కారణం తెలియదు.

విదేశాలలో వర్షాకాలంలోను, చలికాలంలోను, ఈ రోగ లక్షణాలు ఎక్కువగా బహిర్గత మవుతూ వుంటాయి. మనదేశంలో ఎండాకాలం చివరి నుంచి ఇవి బహిర్గత మవటం సహజం.

శారీరక, మానసిక అలసట ఎక్కువైనప్పుడు, ఆహారం నిర్ణీత సమయంలో తీసుకోనప్పుడు ఈ రోగం రావటం సహజం. జీర్ణకోశంలో సహజంగా ఏర్పడే మ్యూకస్ (కఫం వంటి పదార్థం)— తక్కువగా ఉత్పత్తి అవటం వల్ల ఈ అమ్లము— మ్యూకస్ పొరమీద పనిచేసి— దానిని తినివేయటానికి అస్కారం ఉన్నది. ఇలా తిని వేయబడిన ప్రదేశమే 'అల్సర్' అవుతుంది.

ఆహారంలో ఎక్కువ కారం, పులుపు ఉన్నప్పుడు ఈ అమ్లము యొక్క ఉత్పత్తి ఎక్కువ అవటం, సైగా పులుపుతోటి 'టానిక్ ఆసిడ్' దీనిలో కూడా చేరటం వలన అల్సర్ ఏర్పడే అవకాశం ఎక్కువ.

మద్యం పదార్థములు, పొగాకు, మొదలయినవి ఎక్కువగా వాడటం, నమిలటం వల్ల, సిగరెట్లు, బీడీలు మొదలగు వాటి పొగ ఎక్కువ పీల్చటం వల్ల ఈ పుండు రాగల పరిస్థితి ఉన్నవారికి అది ఎక్కువ అవటం జరుగుతుంది.

ఆడవారిలో 'డుయోడినల్ అల్సర్' తక్కువగా కనిపిస్తుంది. గర్భిణీ స్త్రీలకు ఈ పుండు ఏర్పడదు. ఇలా

నూతన నటీనటులు కావలెను

మేము తీయనున్న సాంఘీక చిత్రంలో ముఖ్య పాత్రలు నటించుటకు అనుభవంవున్న నటీనటులు కావలెను. స్వయంగా మా బ్రాంచి ఆఫీసు 44, Baroda St., West Mambalam మద్రాసు—33 కు వచ్చి కలుసుకొనవలెను.

J. R. FILMS
SRI NAGAR
KAKINADA—3 (A.P.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

No. DB/DI/1708 M/ Dt. 1-8-74

పెండరు నోటీసు నెం 6/74—75, తేది 1—8—74

ఈ క్రింద వివరించబడిన సామగ్రిని సప్లయి చేయుటకుగాను, ఆంధ్రప్రదేశ్ నందు గల పి.డబ్ల్యు.డి.లో తగిన వర మునందు రిజిస్టర్డైన కంట్రాక్టర్ల నుండియు మరియు ప్రఖ్యాతి గల ఫరములు నుండియు యీ కంట్రాక్టు పనులు వివరములు సైన వ్రాయబడిన సీల్డు అయిటం రేటు ఫారములో పెండర్లు దాఖలుచేయ కోరబడుచున్నవి. ఈ పెండర్లు యీ క్రింది సంతకముదారునికే వారి ఆఫీసునందు తేదీ 30—8—1974 నాడు సా. 4—00 గంటల వరకు అందుకొనబడును.

ఇందుకు సంబంధించిన భాగీ పెండరు ఫారములను పొందగోరువారు, వానిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జి.బి. మెకానికల్ డివిజన్, ధనిశేశ్వరం, ఏ.పి. వారి ఆఫీసునుండి తేదీ 20—8—74 నుండి 27—8—74 వరకు పనిదినము లన్నింటిలో మరియు పని వేళలలో, రాజమండ్రి, ఇన్సినుపేట, ద్రాంచి దుందరి స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించబడు నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జి.బి. మెకానికల్ డివిజన్, ధనిశేశ్వరం వారికి చెల్లించబడు నట్లు పొందిన బ్యాంకు డ్రాఫ్ట్ దాఖలుపర్చి, రసీదు పొందవచ్చును. పెండరు షెడ్యూల్లకై దరఖాస్తులు అందుకొనబడుటకు ఆఖరు తేది 19—8—74 బ్యాంకు డ్రాఫ్టు ద్వారా రు. 5 — అదనముగా చెల్లించిన తరువాతనే పెండరు డాకుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. పోస్టల్ రవాణాలో యేదైనా నష్టములుగాని లేక ఆలస్యములుగాని జరిగిన యెడల అందుకు యీ డిపార్టుమెంటు యెట్టి బాధ్యత వహింపదు.

పనుల నెంబరు	పని పేరు	సుమారు పరిమాణము	ఇ.ఎం.డి. 2½% వంతున	కాంట్రాక్టు వ్యవధి	కాంట్రాక్టు రకము
	మోటర్ల నిడుపు మరియు మోటర్ల యెత్తు గల ఎం.ఎస్. ట్యూబులర్ ట్రాపెస్ సప్లయిచేయుట	3 x 9= 27 నెంబర్లు	రు. 2250	1 నెం	11 వ తరగతి లేక అ పైన లేక పేరుగల ఫరములు.
2.	4.06 మీటర్ల నిడువు గల ఎం.ఎస్. ట్యూబులర్ పర్లిన్ సప్లయిచేయుట.	3 x 100= 300నెం.			
3.	4.06 మీటర్ల నిడువు గల ఎం.ఎస్. టీస్ సప్లయి చేయుట.	3 x 20= 60 నెంబర్లు			
4.	35 మి.మీ. నిడువు 16 మి.మీ. ఎం.ఎస్. కాలేజి బోల్టులు నట్టుతోను మరియు వాషర్ తోడు—దాని దానికి నతిపోవు ఎటు—సప్లయి చేయుట.	3 x 260= 780 నెంబర్లు			
5.	20 మి.మీ—600 మి.మీ నిడువు హెక్సాగోన్ డవుస్ బోల్టుల సప్లయి చేయుట.	3 x 72= 216నెంబర్లు			

(సం) పి. నాగేంద్రరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర జి. బి. మెకానికల్ డివిజన్,
ధనిశేశ్వరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ పెండరు నోటీసు నెం 8/74-75 తేది 30—7—74

నీల వేసిన పెండర్లు లమ్సమ్ కాంట్రాక్టు పద్ధతిన్నై నెల్లూరి రహదారులు మరియు భవనములశాఖ నెలూరు సర్కిల్ సూపరింటెండింగ ఇంజనీరు వారిచే యీ క్రింది ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 5—9—74 మధ్యాహ్నము 3 గంటలవరకు (బి.యు.టి.) నెలూరులో వారి కార్యాలయము. వద్ద తీసుకొనబడును. పెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3.30 గంటలకు సూపరింటెండింగ ఇంజనీరువారిచే గాని వారిద్వారా అధికారము పొందినవారిచే గాని తెరువబడును.

పెండరు షెడ్యూలు కోరువారు తమకు సీలు పనులకు సరియగు క్లాసులో కాంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలు చూపవలయును.

పెండరు నెంబరు	పని పేరు	పథకపు ధరావతు సొమ్ము: చలాన లేక బ్యాంకు డ్రాఫ్టు	పథకపు ధరావతు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ	పనికి సంబంధించిన నిబంధనలు గల పుస్తకాలు అమ్మే చోటు	పెండరు పత్రాలు అమ్మే తేదీ	పెండరు పత్రాలు అమ్మే వేళలు	పెండరు పత్రాలు దొరికే స్థలము
1.	ఒంగోలు—సంద్యాల రోడ్డు కి.మీ 129.40 నుండి 138.40 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	రు. 3750	రు. 2500	ఒంగోలు	72.10	9 నెలలు	నుండి 11
2.	బెస్తవారిపేట — కొమరోలు రోడ్డు కి.మీ 0.00 నుండి 5.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట	3000	2000	ఒంగోలు	72.10	9 నెలలు	నుండి 11

పెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగ ఇంజనీరు రహదారులు—భవనములు నెల్లూరు, నెలూరు వారికి 27 8 74 తేదీ సాయంత్రం 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తు ఈ పంపవలయును. దరఖాస్తులతో పెండరు షెడ్యూలు ఫారీదు నాలు వారాలలో సూచించిన విధముగా ఈ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు భవనములు డివిజనువారి భాగానికి 882 I. W. I అడ్రస్ రెవిన్యూ "ఎస్టేట్" పద్దునకు ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైన జమచేసిన చలాన రూపములో ఎంపికలయును. పెండరు షెడ్యూలు ఫారీదు సరియగు తేదీ వరకు అందనట్లయితే వాపస్ పంపబడదు.

పైన ఉదహరించిన ప్రకారం ప్రథమ ధరావతు సొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదారులు-భవనముల డివిజను వారి పేరిట 843 ivi eposits రెవిన్యూ డిపాజిట్" కు చెల్లించిన చలానాల సదరు పెండరులో అతపరి అయినను. అట్లు ప్రథమ ధరావతు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని పెండర్లు పరిగణింపబడవు. బ్యాంకు గ్యారంటీ కట్టు లేక సరిస్థితులలో ఆ మొత్తము కూడా చలానా కట్టవచ్చును.

పెండరు షెడ్యూలు తేది 28—8—74 నుండి 31—8—74 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగ ఇంజనీరు వారి కార్యాలయమునకు నుండి ఆఫీసు పనివేళలు కాలపరిమితులలో పొంద వలయును. పోస్టుద్వారా పెండరు షెడ్యూళ్లు పంపబడవు. పెండరు షెడ్యూళ్లు సూపరింటెండింగ ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసికొనవలయును.

సదరు సూపరింటెండింగ ఇంజనీరువారు ఏ పెండరునైనను, లేక మొత్తము పెండర్లనైనను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

(సం) ఎయ్యూబ్ బాబ్ పా మొహియుద్దీన్,
సూపరింటెండింగ ఇంజనీరు,
(రహదారులు, భవనములు, రహదారులు, మరియు భవనముల శాఖ, నెలూరు సర్కిల్, నెలూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధర్ చేజర్లనుద్ద నీరునడరినప్పటి దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కూడా చిత్రంలో చూడవచ్చు.

బీహారు సంస్థా కాంగ్రెస్ శాసనసభ్యుల్లో చీలిక

పాట్నా, ఆగస్టు 11 : బీహారులోని సంస్థా కాంగ్రెస్ శాసన సభ్యులు 23 మందిలోను 14 మంది "ఒక వేళ వారు పార్టీ నుంచి నైదొలగవలసి వచ్చినప్పటికి, రాజీనామాలు చేయాలన్న కేంద్ర పార్టీ ఆదేశాన్ని పాటించరు"అని వారిలో ఒక సభ్యుడు శ్రీ జగదీష్ పోర్యూ నిన్నిన్నట ప్రకటించాడు.

ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్. శంకర్‌దయాల్ శర్మను కలుసుకుని ఇక్కడకు వచ్చిన తర్వాత శ్రీ పోర్యూ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ నర్వోదయ నాయకుడు శ్రీ జయ ప్రకాష్‌నారాయణ్ నాయకత్వాన బీహారులో సాగుతున్న ఉద్యమాన్ని బలపర్చడంలో సంస్థా కాంగ్రెస్ నాయకత్వం పైఖరితో తాను తన సహచరులు ఏకీభవించడం లేదన్నారు.

ఆగస్టు 20 నాటికి రాజీనామాలు చేయాలి, అసెంబ్లీరద్దు చేయాలన్న వివాదాన్ని బలపర్చవలసిన నిర్ణయాలపై రాష్ట్ర సంస్థా కాంగ్రెస్ పార్టీలో చీలికరానున్నదని, అందుకు బాధ్యత పార్టీ నాయకత్వానిది కాగలదని కూడా ఆయన అన్నారు. పార్టీలో నుంచి విడిపోయేవారి భవిష్యత్కార్యక్రమం ఇంకా నిర్ణయం కాలేదని కూడా చెప్పారు.

సమ్మెకాలంలో ఉపాధ్యాయుల జీతాలు

హైదరాబాద్, ఆగస్టు 11 : ఆంధ్రోద్యమ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు జీతాలు బట్టడం ప్రాతిపదికగా ప్రభుత్వ ఉత్తర్వునుననుసరించి చెల్లించారు. అయితే వారొక ఉత్తర్వుననుసరించి ఆగస్టు నుండి జీతాలో పనూలు చేయడం పురపాలక సంఘాలు సమితులు, పరిషత్‌లు ప్రారంభించాయి.

జీతాల నుండి యిలా పనూలు చేయడాన్ని నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని శాసన మండలి సభ్యులు శ్రీయుతుల సింగరాజు రామకృష్ణయ్య ఎం. బాలకృష్ణప్పన్న ఎం. ఇ. మాణిక్యారావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ప్రభుత్వాన్ని అభినందించారు.

—:o:—

ఇల్లుకూలి ఇద్దరు పిల్లల మృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11 : నిన్నరాత్రి సికింద్రాబాద్‌లోని పాక్షిగుట్ల సమీపంలో అంబర్ నగర్‌లో ఒక ఇల్లు కూలిపోయి ఇద్దరు పిల్లలు మరణించారు. మరి అయిదుగురు గాయపడ్డారు.

నలుగురు పిల్లలు సహా 7 గురు కుటుంబ సభ్యులు ఈ ఇంటిలో నిద్రిస్తున్నారు వర్షానికి తడిసిన ప్రక్కఇంటివారిగోడ ఈ ఇంటిపైపడి వీరి ఇంటిగోడకూలి నిద్రిస్తున్న కుటుంబంపైపడింది. ఈ ప్రమాదంలో ఏడాదిపాప, ఆరేళ్ల బాలిక మరణించారు.

—:o:—

ఇండోర్, ఆగస్టు 11 : రక్షాబంధన్ రోజు సంభవించిన దృష్ట్యా కరీగాం పట్టణంలో తిరిగి 13 గంటల కర్ఫ్యూనుముందు జాగ్రత్త కోసం విధించారు.



స్లిప్ పద్ధతి ప్రవేశపెట్టడం ఏకపక్ష నిర్ణయం: పైలట్ల గిల్డ్ విమర్శ

బొంబాయి, ఆగస్టు 11 : స్లిప్ పద్ధతి క్రింద పని చేయడానికి తమ సంఘ సభ్యులు సంసిద్ధంగా ఉన్నారనీ, అయితే ఆ పద్ధతిని పరిశీలించి, దానిలోని అంశాలను మదింపువేసిన తరువాత మాత్రమే అది సాధ్యం కాగలదని పైలట్లుగిల్డ్ నిన్న పునరుద్ఘాటించింది.

గిల్డ్ సర్వసభ్య సమావేశానంతరం ఆ సంస్థ ప్రతినిధి ఒకరు ప్రకటిస్తూ, స్లిప్ పద్ధతిని కాని, మరొక పద్ధతినిగాని తమ సంస్థ వ్యతిరేకించడంలేదనీ, అయితే ఎయిర్ ఇండియా మేనేజుమెంట్ ప్రస్తుత ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఏకపక్షంగా కొత్తపద్ధతిని ప్రవేశపెట్టిందనీ అన్నారు.

సమావేశానికి గిల్డ్ అధ్యక్షుడు కెప్టెన్ ఎస్. ఎస్. సద్కర్ణీ అధ్యక్షత వహించారు. పారిశ్రామికవివాదాల చట్టంక్రింద పైలట్లను ప్రాసిక్యూట్ చేస్తామని ఎయిర్ ఇండియా చేసిన బెదరింపును సమావేశం గమనించి, ప్రాసిక్యూషన్ చర్యలను ప్రతిసభ్యుడు ధైర్యంగా ఎదుర్కోనగలడని ప్రకటించారు.

పాకిస్తాన్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌వేస్ పైలట్లు నేపాల్ అంతర్జాతీయ పైలట్లుండ్రి లోనూ చాలా తక్కువ జీతభత్యాలు పొందుతున్నవారు ఎయిర్‌ఇండియా పైలట్లేనని గిల్డ్ ప్రతినిధి తెల్పారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత వాణిజ్య పైలట్ల సంఘం బొంబాయి విభాగంవారు, ఇండియన్ పైలట్ల గిల్డ్‌కు మద్దతు ప్రకటించారు.

పంచాయతీరాజ్య వర్క్స్ ఇన్‌స్పెక్టర్ల రాష్ట్రీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11 : పంచాయతీ రాజ్య ఇంజనీరింగు శాఖలోని వర్క్స్ ఇన్‌స్పెక్టర్లను రాష్ట్రీయీకరణ చేయాలన్న పంచాయతీ రాజ్య ఏపీ ఇంజనీర్ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు శాసనసభలో శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు బదులు చెప్పారు.

1972—73 సంవత్సరాలలో భువ్వంగిరి తాలూకాలో 17 హత్యలు, మధిర తాలూకాలో 7 హత్యలు జరిగాయనీ, వీటిలో రాజకీయ కక్షలవల్ల జరిగినవి భువ్వంగిరి తాలూకాలో తొమ్మిది, మధిర తాలూకాలో రెండు అని ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, ఈ సంఘర్షణల్లో మితవాద కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ కాంగ్రెస్ పార్టీలవారు వున్నారన్నారు.

—:o:—

తిమ్మనపల్లి సమితి అధ్యక్షునిపై నాటుబాంబు

ఆంధ్ర పత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 11: అనంతపురం జిల్లా తిమ్మనపల్లి పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కోటిరెడ్డి రామిరెడ్డిపై తాడిపత్రిలో 29 వ తేదీ సాయంత్రం 6—30 గంటలవేళ, అతను పురో ఇద్దరు కాఫీ హోటల్‌నుంచి బయటకు వస్తుండగా నాటుబాంబు విసిరారు. శ్రీ రెడ్డి, స్వల్ప గాయాలతో తప్పించుకోగలిగారు. నలుగురు వ్యక్తులు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆరోపిస్తిడింగ్. పూర్వకక్షలు కారణమని చెబుతున్నారు తాడిపత్రిలో భూమి తగాదా బ్యాంకు సమీపాన పాపులో నాటుబాంబు బయట దొరికింది.

—:o:—

నీటిపారుదల పన్నుల నిబంధ నీటిసెస్సు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11 : 1974 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) నీటి పారుదల పన్నుల నిబంధ నీటి సెస్సు బిల్లును శాసనమండలి ఆమోదించింది. శాసన సభకాలు యీ బిల్లు ఇదివరకే ఆమోదించారు.

శాసన మండలిలో విద్యామంత్రి శ్రీ సి. హెచ. కృష్ణారావు బిల్లును ప్రతిపాదిస్తూ పంటకి సవరణ కింద భూములకు కూడా నీటి తీరువ విధించడానికి ఈ బిల్లులో కల్పించబడినదని అన్నారు.

చక్కెర పరిశ్రమ తీరు తెన్నులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11 : చక్కెర పరిశ్రమ పనిచేస్తున్న తీరును పరిశీలిస్తున్న సంఘం నివేదికకోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని అది అందిన తరువాత చక్కెర కర్మాగారాలను జాతీయం చేయాలా లేక సహకార సంస్థల కిందకు తీసుకురావాలా ? అనే విషయాలు పరిశీలించబడుతాయని సమ్యుక్తమంత్రి తరపున విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ టి. రాజారామ్ శాసన మండలిలో తెలియజేశారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (ఇం) ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ చక్కెర కర్మాగారాల నిర్మాణంకోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి 10,12 దరఖాస్తులు పెట్టిందని అందులో చాలవరకు ఆమోదించబడినవని తెలిపారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఉపా) అడిగిన మరొక ప్రశ్నకు మంత్రి శ్రీ రాజారామ్ సమాధానమిస్తూ నెల్లూరు జిల్లాలో ఒక చక్కెర కర్మాగారం వెంకోబ్బదానికి కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టామని అన్నారు.

నెల్లూరు కర్మాగారంలో రోజుకు వేయి టన్నుల చక్కెర ఉత్పత్తి కాగలదని అన్నారు. మూడుస్థానంనుండి నాలుగున్నర కోట్ల రూపాయలు ఖర్చుకాగల ఈ కర్మాగారం నిర్మాణంకోసం కేంద్ర ప్రభుత్వం లైసెన్సుకోసం ఎదురు చూస్తున్నట్లు మంత్రి తెలిపారు. అయితే నెల్లూరు జిల్లా కలెక్టరు ఈ సందర్భంలో ప్రజలతో మంత్రులపేరు జరుపుకున్నారని వాటాదారులను చేర్చే యత్నాలు చేస్తున్నారని మంత్రి వివరించారు. 45 లక్షల రూపాయల వాటా ధనం సమకూర్చవలసి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

నాటుసారా ఉన్నందుకు జైలుశిక్ష : జరిమానా

విజయనగరం, ఆగస్టు 11: కావుసారా దగ్గర ఉన్నందుకు అగంటి అప్పలస్వామి, ఎం. ఆదయ్య, ఏ. నారాయణ, జి. అప్పన్న, చొక్కా అప్పారావులకు ఒక్కొక్కరికి రెండేసి సంవత్సరాల జైలు శిక్షను, రెండు వందల రూపాయల జరిమానాను జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్ విధించారు.

ఎక్సైజు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె.సోను సుందరం దాడులు జరిపి కేసులుపెట్టారు. (స్వ.వి)

తమిళనాడు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

తిరుచిరాపల్లి, ఆగస్టు 11: తమిళనాడులో బియ్యం ధరల పెరుగుదల, చౌక నిల్వలు, పీకటి వ్యాపారం నివారించనందుకు కమ్యూనిస్టు పార్టీ వారు డి. ఎం. కె. ప్రభుత్వం పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించగలరని పార్టీ కార్యదర్శి శ్రీ కల్యాణసుందరం ఇక్కడ విలేకరులకు చెప్పారు. ఇందులో అన్నా డి. ఎం. కె తమను బలపరచడానికి వాగ్దానం చేసిందన్నారు.

నేపాల్‌లో జల విద్యుత్ కేంద్ర నిర్మాణం : భారత్ సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : నేపాల్‌లో దేవిఘాట్ జల విద్యుచ్ఛక్తి కేంద్రం నిర్మాణానికి భారత్ సహాయం చేస్తుంది. ఈ కేంద్రంలో 15 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

ఈ పథకానికి భారత్ అందజేసే సహాయం గురించి నేడిక్కడ ఒప్పందం కుదిరిందని నేపాల్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎ. బి. రాజ్‌భండారి పత్రికల వారితో చెప్పారు. ఈ ప్రతినిధివర్గం కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ అధికారులతో చర్చలు జరిపింది.

దేవిఘాట్ కేంద్రం నిర్మాణానికి రు. 11 కోట్లు ఖర్చవుతుందని రు. నిధులను, సామగ్రిని, సాంకేతిక నిపుణులను సహాయం చేయడానికి భారత్ అంగీకరించినదని. త్రిభువనాదిని నుంచి తెచ్చే నీటిని ఈ కేంద్రానికి వినియోగిస్తామని అయన పేర్కొన్నారు.

ఈ చర్చలలో భారత్ తరపున నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శి ఆర్. వి. సుబ్రహ్మణ్యం, అదనపు కార్యదర్శి సి. పి. పటేల్, కేంద్ర జల విద్యుత్ కమిషన్ అధ్యక్షుడు సి. కె. మూర్తి పాల్గొన్నారు.

నేపాల్‌లో కర్నాలి వద్ద సాలెయ్ నిర్మాణానికి కూడా సహాయం చేయడానికి భారత్ అంగీకరించింది.

—:o:—

పొగాకు బోర్డు

హైదరాబాద్, ఆగస్టు 11 : పొగాకు బోర్డు నిర్మాణాన్ని కేంద్రప్రభుత్వం ప్రతిపాదించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ వి. హనుమంతరావు శాసనసభలో వెల్లడించారు. పొగాకు బోర్డులో పొగాకు రైతులు, పొగాకు వ్యాపారులు, పరిశ్రమదారులు అందరు సభ్యులుగా ఉండేలా చూస్తామని ఆయన తెలిపారు.

ఒక ఆరుబంధ ప్రశ్నలో మధ్యతరగతి నీటి పారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు కలుగ చేసుకుని చెరువుపోలంపాడు అలో నుంచి నీటి కాలువ కావాలని అడిగారు. (స్వ.వి)

కాకినాడలో కల్యాణ మండపం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్ ఆగస్టు 11: కాకినాడలో బాలాజీ చౌరువు వద్ద ఒక కల్యాణ మండపాన్ని నిర్మించే విషయం తిరుపతి తిరుమల దేవస్థానంవారి పరిశీలనలో ఉన్నట్లు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు శాసన సభలో చెప్పారు.

శ్రీ సి. ఎ. కె. రావు ఇం అడిగినప్రశ్నకు మంత్రి తికిబపూర్వక సమాధానమిస్తూ, శాసన సభ్యురాలు శ్రీమతి కమలాదేవి కాకినాడ పురపాలక సంఘంవారు పురజనులు వివాహాలు జరుపుకునే నిమిత్తం ఒక కల్యాణమండపాన్ని కట్టించాలని కాకినాడలో ఒక సంగీత కళాశాలను నిర్వాహకులు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానంవారిని కోరారని అయితే సంగీత కళాశాల స్థాపించే విషయాన్ని దేవస్థానంవారు పరిశీలించి ఆ ప్రతిపాదనను విరమించుకున్నారని శ్రీ సూర్యనారాయణరాజు తెలియజేశారు.

—:o:—

భూమి శిస్తు రెమిషన్‌లో ఒకే విధానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11: భూమిశిస్తు రెమిషన్ పంటలు చేయడంలో రాష్ట్ర మంతటికీ ఒకే విధానం వర్తింప చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తరపున విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు శాసన మండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు (కమ్యూనిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఒక అనుబంధ ప్రశ్నలో మధ్యతరగతి నీటి పారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు కలుగ చేసుకుని చెరువుపోలంపాడు అలో నుంచి నీటి కాలువ కావాలని అడిగారు. (స్వ.వి)

రాష్ట్రంలో వ్యవసాయ మండలాలు: జాతీయ సంఘం సభ్యుని సూచన

హైదరాబాద్, ఆగస్టు 11 : ఆంధ్ర ప్రదేశ్‌వంటి వ్యవసాయం ప్రధానంగా గల రాష్ట్రాలు వాతావరణం ప్రాతిపదికగా మండలాలుగా విభజించబడాలనీ, ఆయా మండలాలలో ప్రత్యేక పరిశోధనలు జరగాలనే జాతీయ వ్యవసాయ సంఘం సభ్యుడు శ్రీరణధీర్‌సింగ్ నివ్విచ్చట సూచించారు.

ప్రతిరాష్ట్రానికి వ్యవసాయ శాఖ అతి ప్రధానమైనదిగాబట్టి యీశాఖను ముఖ్యమంత్రులే స్వయంగా నిర్వహించాలని గూడా ఆయన సూచించారు.

ఆయన ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాలలో పర్యటించి తిరిగి వచ్చాక విలేఖరులతో మాట్లాడారు. దేశానికి అవసరమైన నిధులను వ్యవసాయ రంగం సమకూర్చగలదనీ, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయనీ కాబట్టి యీ రంగాన్ని నిర్లక్ష్యం చేయరాదనీ ఆయన అన్నారు.

—:o:—

భారత్‌కు ఇరాక్ చమురు సప్లయి

లూడియానా, ఆగస్టు 11 : 1978 అంతానికి ప్రత్యేక ధరకు భారత్‌కు ఇరాక్ 120 లక్షల టన్నుల చమురు సప్లయి చేయనలదని ఇరాక్ రాయబారి డాక్టర్ అబ్దుల్లా ఎస్. ఆలీ సమరరాయ్ నిన్నిక్కడ చెప్పారు.

"ఇరాక్" దొడ్డ హృదయం గల చిన్న దేశం. భారత్‌వంటి అన్ని శాంతి కాముక దేశాలతోను మైత్రి నెరపుతుంది. భారత్ ఇరాక్‌కు ఎన్నో విధాల తోడ్పడింది. ఇరాక్‌కు భారత్ నాలుగునుంచి అయిదువేలమంది ఇంజనీర్లను పంపింది. ఉభయ దేశాలమధ్య వాణిజ్యం 1970 లో 23 మిలియన్ల పౌండ్లమేరకు ఉండగా, ఇప్పుడు 150 మిలియన్ల పౌండ్లమేరకు పెరిగింది." అని ఆయన అన్నారు.

గ్రామ నౌకరులకు చౌకగా ఆహారధాన్యాల సరఫరా

విజయవాడ, ఆగస్టు 11 : కృష్ణా జిల్లాలో వున్న సుమారు 2000 మంది గ్రామ నౌకరులకు ఆహార ధాన్యాలను చౌక ధరలకు సరఫరా చేయటానికి జిల్లా కలెక్టరు ఏర్పాట్లు చేశారు. ఈ గ్రామ నౌకరులలో దాదాపు, అందరు హరిజనులు, బలహీనవర్గాలవారు. వీరికి ఆహార ధాన్యాలను ఆహార సంస్థ జారీధరకు సరఫరా అవుతాయి. అయితే తహసిల్దారులు ఫిర్కాల ప్రధాన కార్యాలయంలో యీ ఆహార ధాన్యాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

—:o:—

విజయవాడలో విదేశీ సరుకుల పట్టివేత

విజయవాడ, ఆగస్టు 11 : విజయవాడ బకింహమ్ టవుస్‌లోని ఒక ప్రముఖులారీ రవాణా సంస్థ గిడ్డంగిని నిన్న సెంట్రల్ ఎక్సయిజు అధికారులు సోదాచేసి బకబంగీసుండి 5800 రూపాయల విలువగల విదేశీ సరుకులను స్వాధీనం చేసుకున్నారని సెంట్రల్ ఎక్సయిజు ఇన్‌స్పెక్టరు శ్రీ కామరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర మంత్రివర్గం సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 11 : రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆగస్టు 17 వ తేదీ సాయంత్రం 3 గంటలకు ప్రధాన సచివాలయంలో కౌన్సిల్ హాలులో జరుగుతుంది.

ఖాదీ గ్రామోద్యోగ కమిషన్, హైదరాబాద్ శాఖవారి 'విజ్ఞానమందిర్' పేరిట వార్షికోత్సవం ఇటీవల జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. మండలి అధ్యక్షులు శ్రీ ఏ. సర్వేశ్వరరావును కూడా చిత్రంలో చూడవచ్చు.

సబ్బు కోసం తొక్కిసలాట: ఇద్దరి మృతి

కైరో, ఆగస్టు 11 : ఈజిప్టులో కొరతగా వున్న సబ్బులను కొనుగోలు చేయటానికై దుకాణంపై ప్రజలు వచ్చినదగా ఆరద్దీలో దుకాణదారు అతడి కొడుకు మరణించాడనీ మరో అయిదుగురు గాయపడ్డారనీ అధికారయుత వార్తాపత్రికలు అల్ అహ్రామ్ నిన్న ప్రచురించింది.

ఈజిప్టు ఉత్తర ప్రాంతంలో యీ దారుణం జరిగింది. లోజల్ గ్రామంలో దుకాణానికి సబ్బులు వచ్చాయనితెలియగానే ప్రజలు ఆ దుకాణంపై ఎగబడ్డారని ఆ పత్రిక ప్రచురించింది.

దుకాణం ముందు జరిగిన క్యూలో నిలబడ్డారు. అయితే చివరి సబ్బుకోసరం ప్రజలు కుమ్ములాడినప్పుడు ఆ తొక్కిసలాటలో దుకాణదారు ఆయన కుమారుడు మరణించాడు.

పోయిన సంవత్సరం మధ్య ఆసియాలో యుద్ధం తరువాత ఈజిప్టులో వినిమయ సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయట. కొన్ని వస్తువులు అసలు మార్కెటులోనే దొరకటంలేదు. ప్రభుత్వం ప్రకటించిన ధరలకంటే 3 రెట్లు ఎక్కువ ధరలకు నల్లబజారులో వ్యాపారులు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది.

వచ్చే నెలలో భారత్-పాక్ చర్చల పునరుద్ధరణ: పాక్ రేడియో సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : టెలికమ్యూనికేషన్ సంబంధాలు, ప్రయాణ సౌకర్యాల పునరుద్ధరణపై భారత—పాకిస్తాన్ చర్చలు వచ్చేనెలలో పునఃప్రారంభం కావచ్చునని పాకిస్తాన్ రేడియో నిన్న సూచించింది.

పాకిస్తాన్ ఇటీవల ఏకపక్షంగా ఉపసంహరించుకున్న చర్చలను, సిమ్లా ఒప్పందం కింద పునరుద్ధరించాలని సూచిస్తూ, ఆగస్టు 2 న భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వ్రాసిన లేఖకు పాకిస్తాన్ విదేశాంగ, రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ అజీజ్‌అహ్మద్ జవాబు పంపినట్టు ఈ రేడియో తెలిపింది.

శ్రీ స్వరణ్‌సింగ్ తాను అహ్మద్‌కు పంపిన లేఖలోపాటు ఆగస్టు 1 న తాను రాజ్యసభలో చేసిన ప్రకటనలోని కొన్ని భాగాలు కూడా ఉదహరించారు. శ్రీ భుట్టోకు మే 22 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వ్రాసిన లేఖలో ఇచ్చిన హామీల దృష్ట్యా, ఉపఖండంలో సుస్థిరతాతికి ఉభయపక్షాలు తమ సమస్యలు జరపడమేనని శ్రీ స్వరణ్‌సింగ్ ఆ ప్రసంగంలో పేర్కొని వున్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్‌కు శ్రీ అజీజు అహ్మద్ ఇచ్చిన సమాధానం వివరాలను పాకిస్తాన్ రేడియో వెల్లడించలేదు. అయితే రాజ్యసభలో శ్రీ స్వరణ్‌సింగ్‌చేసిన ప్రసంగాన్ని గురించి మాత్రం ప్రస్తావించి, ఈ విషయమై పాకిస్తాన్‌కు కొన్ని "పరిశీలనలున్నా" ఉభయ దేశాల మధ్య మామూలు సంబంధాల స్థాపనలో జాప్యం చేయదలిలేదని పాకిస్తాన్ అభిప్రాయపడుతోందని ఆ రేడియో పేర్కొన్నది.

—:o:—

సియోల్‌లో స్వరణ్‌సింగ్ చర్చలు

సియోల్, ఆగస్టు 11 : వీలుపడినప్పుడు దక్షిణ కొరియా సందర్శించవలసిందిగా భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని దక్షిణకొరియా ప్రధాని కిమిజానపిల్ ఆహ్వానించినట్టు కొరియా ప్రధాన కార్యాలయం నిన్న ప్రకటించింది.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న శ్రీ కిమ్‌ను కలుసుకున్నప్పుడు ఈ ఆహ్వానం అందజేయబడింది.

దక్షిణ కొరియాలో నాలుగురోజుల అధికార పర్యటన నిమిత్తం శ్రీ స్వరణ్‌సింగ్ మొన్న ఇక్కడకు వచ్చారు.

శ్రీ స్వరణ్‌సింగ్ మొన్న దక్షిణ కొరియా విదేశాంగమంత్రి కిమ్ డాంగ్‌జో 90 నిమిషాల సేపు చర్చలు జరిపారు. భారత ఉపఖండంలో పరిణామాల పట్ల సియోల్ అవగాహనకు స్వరణ్‌సింగ్ హర్షం తెలిపారు.

అనంతరం తన గౌరవార్థం కిమ్ ఏర్పాటు చేసిన విందులో శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ బయటవారి జోక్యం లేకుండా ద్వైపాక్షిక సంప్రతింపులద్వారా శాంతియుతంగా ఏకీకరణ సాధనకు ఉత్తర, దక్షిణ కొరియాలు తీసుకుంటున్న చర్యల పట్ల హర్షం తెలిపారు.

సిమెంట్ బ్లాక్‌మార్కెట్ నేరానికి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11: వరంగల్ జిల్లా పాలకుర్తి గ్రామానికి చెందిన శ్రీ కూచన కొమరయ్య—పంచాయితీ సమితి పర్యవేక్షణ కంట్రాక్టరు— సిమెంటు బ్లాక్ మార్కెట్ చేశాడనే ఆరోపణపై 8వ తేదీన అంతరంగిక భద్రతా చట్టం క్రింద ఆగస్టు చేసి వరంగల్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉంచారు.

రాష్ట్ర భూదాన యజ్ఞ మండలి అధ్యక్షులు

హైదరాబాద్, ఆగస్టు 11 : ప్రముఖ సర్వోదయ కార్యకర్త శ్రీ సి. వి. చారి ఆంధ్రప్రదేశ్ భూదానయజ్ఞ మండలి అధ్యక్షులుగా నియమితులైనారు.

అన్ని దేశాలకు శాంతియుత అణుపరీక్షల నిర్వహణకు సహాయం చేసే పద్ధతి

న్యూఢిల్లీ, ఆగస్టు 11: శాంతియుత ప్రయోజనాలకు అణుపరీక్షలను జరపాలని కోరే దేశాలకు ఈ రంగంలో సహాయం చేయటానికి అంతర్జాతీయ అణుసంస్థవారు ఇప్పుడు కొన్ని పద్ధతులపై పరిశీలన జరుపుతున్నారు.

ఈ సంస్థ నిన్న జారీచేసిన ఒక ప్రకటనలో కొన్ని ప్రాజెక్టులకు యీ అణుపరీక్షలవలన ప్రయోజనం చేకూరుతుందన్న అంశాన్ని 1968 నుండి సమితి పరిశీలిస్తున్నదని తెలిపారు.

నూనె, గాస్ బావులలో ప్రమాద పరిస్థితి అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వాటిని మూసివేయటానికి, అగ్నిపర్వతాలనుండి ప్రవహించే లావాను ఆపటానికి, వరదనీటిని ప్రవహింపచేయటానికి యీ అణుపరీక్షలు ఉపయుక్తంగా వుంటాయని ఈ ప్రకటనలో తెలిపారు.

సోవియెట్ యూనియన్‌లో దాదాపు పనికికూడదంపోయిన నూనెగనులనుండి నూనె ఉత్పత్తి చేయటానికి, నూనె బావులలో మంటలను ఆర్పటానికి వాటిని మూసివేయటానికి యీ అణుపరీక్షలను జయప్రదంగా వుపయోగించాని అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వర్ణాంతర వివాహాలు చేసుకున్నవారికి మరికొన్ని సౌకర్యాలు

హైదరాబాద్, ఆగస్టు 11 : వర్ణాంతర వివాహాలు చేసుకున్నవారికి ఇదివరకే ప్రకటించిన కొన్ని సదుపాయాలకు తోడు మరి కొన్ని సదుపాయాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వర్ణాంతర వివాహం చేసుకున్న దంపతులలో ఎవరు వెనుకబడిన తరగతికి, లేకపోయినట్లయితే జాతికి చెందినవారో ఉంటే, చట్టబద్ధంకాని సదుపాయాలు—స్కాలర్‌షిప్పులు, హాస్టలు సౌకర్యాలు, ఇంకా ఇతర సదుపాయాలు షెడ్యూల్డ్ జాతివారికి లేదా వెనుకబడిన తరగతులవారికి ఇస్తున్నట్లు ఈ దంపతులకు, వీరి పిల్లలకు ఇవ్వబడతాయి. వెనుకబడిన తరగతులవారిలో వర్ణాంతర వివాహం జరిగితే, ఆ దంపతుల పిల్లలు, షెడ్యూల్డ్ జాతులు, లేదా వెనుకబడిన తరగతుల వారికి యిచ్చే చట్టబద్ధంకాని విద్యా సదుపాయాలు మొదలైన వాటికి—అందులో ఏవి ఎక్కువ లాభదాయకమైతే వాటిని పొందడానికి—అర్హులవుతారు.

సిద్ధేంద్ర కళాక్షేత్రం ఆడిటోరియం నిర్మాణం పూర్తిచేసేందుకు చర్యలు: శ్రీ మండలి ప్రకటన

కూచి పూడి, ఆగస్టు 11: కూచి పూడిలోని సిద్ధేంద్ర కళాక్షేత్రంలో ఆడిటోరియం నగర పొంగలులో పూర్తి చేయుటకు ఒక కమిటీని వారం రోజులలో ప్రభుత్వం నియమిస్తుందని, ఆ కమిటీ కూచి పూడి వచ్చి కళాక్షేత్రం ఆడిటోరియం సంపూర్తికి నాట్యకళ అభివృద్ధికి సంబంధించిన యివ్వడమేకాకుండా,వాటిని అమలు చేయుటకు తోడ్పడుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యా, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న సాయంత్రం కూచి పూడిలో జరిగిన సిద్ధేంద్ర యోగి జయంతి ఉత్సవాలలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ స్పెషలాఫీసర్ శ్రీ బి. బాపురెడ్డి మాట్లాడుతూ, పుణ్ణపూర్, కథాకళి నాట్యాలవన్నా, కూచిపూడి నాట్యం తిసిపోదని ఉత్తమమైనదని ఆ కళారూపాలు ఒప్పుకుంటున్నారన్నారు.

కూచి పూడి గొప్ప కళాక్షేత్రంగా దెనిల్లాంటి ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరం హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ తెలుగు సాహితీలు కూచి పూడి నృత్య బృందాన్ని పంపాలని కోరారు.

కూచి పూడి కళాక్షేత్రాన్ని గురుకులంగా దిద్దాలని అకాడమీ విజయవాడేంద్ర ప్రస్థాన్ శ్రీ బి. రజనీకాంతరావు సూచించారు.

శ్రీ మండలి మాట్లాడుతూ సిద్ధేంద్ర జయంతి ఉత్సవాలు వచ్చే ఏడాది పెద్దయెత్తున జరపాలని ఈ నాట్యకళలో సిద్ధహస్తులైన కళాకారులను అభినందించారు. ఇదివరకే అంధ్రాదేశపు భాగవతులు పేరిట నెలకొల్పబడిన సంస్థ హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ తెలుగు సాహితీలు హాజరయే సభ నభూతో ఈ జయంతి ఉత్సవాలు అభివర్ణిస్తాయని. అన్నారు. అయితే ఆంధ్రదేశం కూడా కేంద్రం. యీ జయంతి ఉత్సవాలు అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉత్సవాలకు ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా దీనికి స్థానిక ప్రజలు కూడా సహకరించాలన్నారు.

"కూచి పూడి నాట్యం"పై తీసిన డాక్యుమెంటరీ ఫిలింతో పాటు అది ప్రదర్శించుటకు 35 ఎం . ఎం. ప్రొజెక్టరు కూడా సంగీత నాటక అకాడెమీ ద్వారా ఉచితంగా ఇస్తామని వాగ్దానం చేశారు.

రాష్ట్ర కళాక్షేత్రం కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు విదేశీక సమర్పించారు. శ్రీ కనుపూరు సోమేశ్వరరావు ఎం. ఎస్. ఎ. కూడా మాట్లాడారు. శ్రీ ఎం. కుటుంబరావు ఆహ్వానాలను అర్పించారు. శ్రీ చేరెల్ల లక్ష్మణరావు మిమిక్రీ చేశారు. శ్రీ జి. నరసింహారావు వందన సమర్పణచేశారు (స్వ.వి)

వైద్యసహాయంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర: కె. కె. షా సూచన

వారాలు, ఆగస్టు 11: ఆంధ్రప్రాంతపు 60 నుండి 80 శాతం నివారించదగిన తమ్ములవాడు గవర్నర్ శ్రీ కె. కె. షా నిన్నిక్కడ అన్నారు.

విద్యాసాగర్ రోటరీక్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటయిన నగర విద్య రోటరీకి శ్రీ షా ప్రారంభోత్సవమునేస్తూ, దేశంలో 45 లక్షలమంది దాకా అంధులున్నారని పేర్కొనగా లోపం లేని వైద్య బృందం తయారుకావడం దీనికి ప్రధాన కారణమని అన్నారు.

ప్రజలు వైద్య సహాయం అందజేయడంలో స్వచ్ఛంద సంస్థలు ఉపయోగపడగలవని, అవి ప్రధాన పాత్ర వహించాలని ఆయన కోరారు.

వాల్టర్ పి. కారెడ్డి నిర్వహిస్తున్న ఈ నేత్ర బ్యాంకు కేంద్రం వద్ద 3 వేల మంది ప్రదేశాల నుండి కనులను దానం చేయబడుతున్నాయి.

కృష్ణా ప్రత్తికి తిరిగి గిరాకీ: పరుచూరు సభలో విమర్శ

చీరాల, ఆగస్టు 11 : ప్రకాశం, గుంటూరు జిల్లాలలో నాగార్జునసాగర్ ప్రాంతం ప్రత్తి రైతులు యీ సంవత్సరం బాగా బాగుపడినప్పటికీ అభిప్రాయం ఉంది.

అయితే ప్రత్తి వ్యవసాయం పరిస్థితి అంతబాగుండలేదని రైతులు చెపుతున్నారు. పరుచూరులో ఇటీవల ప్రత్తిరైతుల సమావేశం జరిగింది.

అరు లక్షల క్వింటాళ్ల ప్రత్తి అమ్మకం కాకుండా రైతులవద్ద నిలువ ఉండిపోయిందని శ్రీ బి. వి. శివయ్య పేర్కొన్నారు.

ఒకేసారి 45 రోజులకు సరిపడేదానికన్నా ఎక్కువ ప్రత్తిని ఖరీదు చేయరాదని మిల్లులవారిపై ఆంక్ష విధించారు. అందువల్లవారు ఖరీదు చేయడం మానేశారు.

వాణిజ్యం పంటల కొనుగోలుదారుల బ్యాంకు బ్రాంచుల అంక్షలతో కొనుగోలులో కొంత యిబ్బంది వచ్చిందని తెలుస్తున్నది.

పొడుగుపింజ ప్రత్తికి అంత గిరాకీలేక పోగా కృష్ణా, గోదావరిజిల్లాలలో రాబోయే కాలంలో పండించే కృష్ణప్రత్తికి మంచి మార్కెట్ ఉంది. ఇది పొట్టి పింజ ప్రత్తి మరుతకరకం వస్త్రం ఎక్కువ తయారు చేయాలన్నది ప్రభుత్వ విధానం. అందువల్ల పొట్టిపింజ ప్రత్తికి గిరాకీ పెరిగింది.

పొట్టి పింజ ప్రత్తి ఫలసాయం తక్కువగా నున్నందున సాగర్ ప్రాంతం రైతులు దానివైపుకు వెంటనే మొగ్గలేకపోతున్నారని శ్రీ కె. ఎల్. కె. చెప్పారు. ధర కూడా తక్కువ అన్నారు. పొట్టిరకం ప్రత్తి నాలుగు క్వింటాళ్లకంటే ఎక్కువ పండదు. ధర కూడా క్వింటాలుకు రు.410. పరి పొడుగు పింజ ప్రత్తి ధర 650 వరకు ఉంటుంది. ఫలసాయం 8 నుండి 10 క్వింటాళ్లవరకు ఉంటుంది. అయితే పొట్టి పింజ ప్రత్తికి అంతగా ఎరువులు వేయనక్కరలేదు.

ఏగుమతి వస్త్రాలకోసం పొడుగు పింజ ప్రత్తి పండించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుని అభివృద్ధి పథకాలు చేబూనింది. నాగార్జునసాగర్ కాలువ ప్రాంతం, రాజస్థాన్ కాలువ ప్రాంతం—రాజస్థాన్ కర్ణాటకలో తుంగభద్ర కాలువ ప్రాంతం—ప్రతి పథకంకు రు. 80 లక్షలు కేటాయించింది.

ఆంధ్రప్రాంతంలో 1970—71 లో నాలుగువేల హెక్టార్లలో పైరువేశారు. అయితే 1973—74 లో నాగార్జున సాగర్‌కాలువ / ప్రాంతంలో 1.20 లక్షల హెక్టర్లలో పైరు వేశారు. ఆంధ్రప్రాంతం రైతులు ముందుకు వచ్చిన వారి అవసరాలను ప్రభుత్వం తీర్చడంలేదని సమావేశం వారు భావించారు. 1968—69 తరువాత ప్రత్తిపైరుకు కనిస ధరను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం విడనాడింది. ఆంధ్రప్రదేశ్‌లో క్రమబద్ధమైన మార్కెట్‌లు లేవనే సాకుతో ధరల స్థిరీకరణలో తన అశక్తతను ప్రత్తి వ్యాపార సంస్థ వ్యక్తపరచింది.

ప్రస్తుత నిలువల ఖరీదు చేయడానికి రు. 150 కోట్లు కావాలి. కేంద్రం ఇవ్వలేకుండా ఉంది.

ప్రత్తిచేలకువేసే ఎరువులు, పాడే క్రిమిసంహారక మందుల ధరలు బాగా పెరిగాయని సమావేశం కన్వీనర్ శ్రీ టి. శ్రీ రామమూర్తి చెప్పారు. గత సంవత్సరం ఎకరానికి వేలు రూపాయలు పెట్టుబడి పెడితే ఈ సంవత్సరం ఎకరాకు రు.2125 పెట్టుబడి కావలన్నారు.

ప్రస్తుత చిక్కుల అధిగమించడానికి సమీప్యమందే ప్రత్తి దిగుమతి నిలువుదల వేయవలని సమావేశంవారు కోరారు. క్వింటాలుకు రు. 800 లకు తక్కువ లేకుండా ధరను నిర్ణయించాలన్నారు. అవసరమైన ఎరువులను యివ్వాలని, సబ్సిడీ కొనసాగించాలని కోరారు.

ప్రత్తిపై అంతర్జాతీయ ధరను కొరడానికి ప్రభుత్వానికి హక్కులేదని శ్రీశివయ్య అన్నారు.

—:o:—

ఖాదీబోర్డు సిబ్బంది వేతనాలకై డబ్బు: ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11 : ఖాదీబోర్డు ఉద్యోగులకు పెంచిన జీతాలు, కరవు, నగర, ఇంటి అద్దెభత్యాలు చెల్లించడానికి పాలు బడ్జెట్‌లో కొంతడబ్బు ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, దీనికి సంబంధించిన ఆదేశాలు త్వరలో జారీ కాగలవని పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు శాసనసభలో చెప్పారు.

(ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మేముల పల్లి (శ్రీ కృష్ణ (మి. క.) అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, ఇతర కోర్కెలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలను సవరించాలని ఖాదీబోర్డు ఉద్యోగులు గత ఏప్రిల్ మాసంలో సమ్మె జరిపారన్నారు. ఉద్యోగుల ఇతర కోర్కెల విషయం ఖాదీబోర్డు పరిశీలిస్తున్నదని, త్వరలో నిర్ణయం తీసుకోగలదని మంత్రి తెలిపారు.

—:o:—

వైస్‌ఛాన్సలర్ల పదవికాలం

హైదరాబాద్, ఆగస్టు 11 : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల పదవీకాలం అయిదు సంవత్సరాలకు పెంచే విషయం సమగ్ర విద్యాబిల్లు పరిశీలక సంఘం పరిశీలిస్తోందని సంఘ నివేదికకోసం ప్రభుత్వం ఎదురుచూస్తోందని శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు శాసన సభలో లిఖితంగా సమాధానమిచ్చారు.

(8 వ కాలం తరువాయి)

స్టెంటు కమర్షియల్ బాక్స్ ఆఫీసరును, రేవుల శాఖ అప్పర్ డివిజన్ గుమాస్తాను అధికరించారు. దేశీయ వైద్యం హోమియోపతి శాఖ ప్రత్యేకాధికారి కార్యాలయంలో పనిచేసే తాసిల్దారు నుండి రు. 22.87 సూపరింటెండెంట్ నుంచి మరో రూ. 282.20 రాబట్టి వారిని హెచ్చరించి విడిచివేశారు.

ఒక తాసిల్దారుకు ఏడాదిపాటు నిఘా విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టరు, ఒకరికి రెండేళ్ల పాటు ఫారెస్ట్ రేంజి ఆఫీసరు ఒకరికి ఆరు నెలలు, హైదరాబాద్ నాలుగవ నగర మాజీస్ట్రేట్ కోర్టులో పనిచేస్తున్న ఒక అసిస్టెంట్ పోలీసు ప్రాసిక్యూషన్ అధికారికి రెండేళ్ల ఖయిదు శిక్షలు విధించబడ్డాయి.

శ్రీశైలం దేవస్థానం బస్సు చెకింగ్ ఇన్—స్పెక్టరు ఒకనికి ఆరు నెలలు. ప్రాంతీయ ఉద్యోగ సాధక కేంద్రం స్టాటిస్టికల్ అసిస్టెంట్ ఒకరికి ఏడాదిపాటు గ్రామపంచాయితీ ఎక్సిక్యూటివ్ ఆఫీసరు ఒకరికి రెండు నెలల ఖయిదు శిక్షలు విధించబడ్డాయి. ఒక ఫారెస్టరుకు ఏడాది జైలు శిక్ష విధించారు.

అవినీతి ఆరోపణలపై తాసిల్దారు, టైపిస్టుల బర్తరఫ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 11: రాష్ట్ర పురావస్తు శాఖలో పనిచేస్తున్న ఒక తాసిల్దారును మరో టైపిస్టును ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేయడం జరిగింది. వారిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ విభాగం వారు విచారణ జరిపి సమర్పించిన నివేదిక ఆధారంగా వారిపిద ఈ చర్య తీసుకోవడమయింది.

సర్వేపాలన సాధించాలను లక్ష్యంతో తన కృషిని కొనసాగించి జూన్ 30తో అంతమైన మూడు మాసాలలో అవినీతి నిరోధక విభాగంవారు మంచి ఫలితాలను సాధించారు. క్రిని విచారణ ఆధారంగా అవినీతి నిరోధక ఆరోపణలు రుజువైన పెక్కు సందర్భాలలో ప్రభుత్వమూ ఆయా ఉద్యోగులపై చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఒక అసిస్టెంట్ సివిల్ సరఫరాపై బలవంతపు ఉద్యోగ విరమణకు ఉత్తర్వు చేయడమైంది. ఒక జిల్లా పరిషత్తులో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీరుకు జీతం తగ్గించారు. మరో జిల్లాపరిషత్ సబ్డివిజనల్ ఇంజనీరు కార్యాలయంలో ఒక అకౌంటెంట్‌కు మేనేజరు కూడాను రెండు సంవత్సరాలపాటు ఇంక్రిమెంట్లు ఆపివేశారు. ఒక బ్లాక్ డెవలప్‌మెంటు అధికారిని ఆరు

(మిగతా 6 వ కాలంలో)

శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ

జూనియర్ కాలేజి

విజయవాడ - 2

తేది 1—9—1974 నుండి ఇంటర్‌మీడియట్‌లో తరగతులు ప్రారంభింపబడును. ఈ క్రింది కోర్సులలో బాలబాలికలకు శిక్షణ ఇవ్వబడును.

పార్టు : 1 — ఇంగ్లీష్
పార్టు : 2 — తెలుగు / హిందీ / సంస్కృతము
పార్టు : 3 — (ఎ) లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ
(బి) కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్
(సి) బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ
(డి) హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్
(ఇ) జాగ్రఫీ, ఎకనామిక్స్, సివిక్స్

ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు రు. 5 లు చెల్లించి క్షీరసాగర్ బిల్డింగ్ బందర్‌రోడ్(రామమోహన లైబ్రరీ వద్ద) లో గల సొసైటీ ఆఫీస్ నుండి పొందవచ్చును.

విజయవాడ, తేది 12—8—74 } శ్రీ మ్టు భరతశాస్త్రి, కార్యదర్శి.

అంధ్రప్రదేశ్, మద్రాసు & బెంగుళూరు ప్రజల పిలుపు ననుసరించి రాక!

కవిరాజ్ పండిట్

దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతిని సంప్రదించండి.

విజయవాడ : 12 ఆగస్టు ఉ. 7—30 నుండి మ. 1 మరియు సా. 4 నుండి 7—30వరకు. వెల్‌కం హోటల్, సుమతిబిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్ : 72386.

తెనాలి : 13 ఆగస్టు ఉ. 7—30 నుండి సా. 6 వరకు. రత్నం లాడ్జింగ్, గాంధిచౌక్‌సమీపం, ఫోన్ : 286.

గుంటూరు : 14 ఆగస్టు ఉ.7—30నుండి సా6 ఉదిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్‌ఫోన్181

ఒంగోలు : 15 ఆగస్టు ఉ. 7—30 నుంచి సా. 5 హోటల్ అభిలాష్, జి.టి.రోడ్ ఫోన్171

నెల్లూరు : 16 ఆగస్టు ఉ. 7—30 నుండి సా. 5 వరకు. శ్రీ కోమలాడ్డి, బొన్నలగడ్డవారి వీధి, ట్రంక్‌రోడ్. ఫోన్ : 376.

తిరుపతి : 17 ఆగస్టు ఉ. 7—30 నుండి సా. 5 వరకు బాలాజీలాడ్జి, ఫోన్ : 304.

మద్రాసు : 19 ఆగస్టు ఉ. 7—30 నుండి మ. 1 మరియు సా. 4 నుండి రా. 7—30. ఉడ్‌లాండ్స్‌హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్‌రోడ్, పై లైపూర్ ఫోన్ : 83111.

చిత్తూరు : 20 ఆగస్టు ఉ.7—30నుండి సా.5పం.ఎస్. ఆర్.లాడ్జి, పై.రోడ్, ఫోన్492.

కడప: 21ఆగస్టు ఉ.7—30 నుండి సా.5హోటల్ ప్రతాప్,రైల్వేస్టేషన్‌రోడ్,ఫోన్:711.

ఎడనపల్లి : 22 ఆగస్టు ఉ. 7—30 నుండి సా. 5 జ్యోతిలాడ్జి, సి.టి. ఎం. రోడ్, ఫోన్80

బెంగుళూరు : 23 ఆగస్టు ఉ. 7—30 నుండి మ. 1 గం. సా. 4 గం. నుండి రా. 7—30 మద్రాస్‌వుడ్‌లాండ్స్‌హోటల్, 5 సంపంగిరామ్‌రోడ్, ఫోన్ : 74111.

అనంతపూరు : 24 ఆగస్టు ఉ. 7—30 నుండి సా. 5 వరకు, హోటల్‌ఆరోస్, న్యూటౌన్, ఫోన్ : 218.

కర్నూలు : 25 ఆగస్టు ఉ. 7—30 నుండి సా. 5 వరకు ఉడ్‌లాండ్స్‌హోటల్, ఫోన్ : 220

హైదరాబాద్ : 26&27 ఆగస్టు ఉ. 7—30 నుండి మ. 1 గం. సా. 4 నుండి రాత్రి 7—30 తాజమహల్‌హోటల్, కింగ్‌కోఠిరోడ్, ఫోన్ : 40181.

నిమిషం కూడా ఆలస్యం కాకుండుటకై విమానంలోనే వీరు ప్రయాణం చేయుదురు.

పై షెడ్యూలు గుర్తించి యీ క్రింది వ్యాధులకు మరియు యితర అంతుపిక్కని వ్యాధులకు వారి అమోఘ వైద్య సలహాలు పొందండి.

* గుండెజబ్బులు * నరములు దుర్బలత్వము * బీర్లాశయవ్యాధులు * విషరక్తములు * మతిభ్రమ * మూర్ఛ * అతిమూత్రము * శ్వేతకుష్ఠు * భగందరము ★ ఉబ్బసము * మ